డిసెంబర్ 2012

*Magazine on **L**ow **E**xternal **I**nput **S**ustainable **A**griculture*
***Compilation of selected translated articles into Telugu***

# LEISA INDIA
# లీసా ఇండియా
తెలుగు ప్రత్యేక ప్రచురణ



# లీసా ఇండియా

**డిసెంబర్ 2012 సంచిక 2**

**ఈ సంచికలోని వ్యాసాలు లీసా ఇండియాలో ప్రచురితమైన ఆంగ్ల వ్యాసాలనుండి ఎంపిక చేయబడ్డవి.**

**ఎయమ్‌ఇ ఫౌండేషన్**

నం. 204, 100 ఫీట్ రింగ్ రోడ్, మూడవ స్టేజ్, బనశంకరి, బెంగళూరు – 560 085

ఫోన్ : +91– 080 – 26699512

+91– 080 – 26699522

ఫ్యాక్స్ : +91–080–26699410

e mail: amebang@giasbg01.vsnl.net.in

**లీసా ఇండియా**

ఆంగ్లంలో లీసా ఇండియాను ఎయమ్‌ఇ ఫౌండేషన్ వారు ఇలియా వారి సహకారంతో ప్రచురించుచున్నారు.

**చీఫ్ ఎడిటర్**

కెవియస్ ప్రసాద్

**మేనేజింగ్ ఎడిటర్**

టియమ్ రాధ

**అనువాదం**

సుగుణ శ్రీ మండల

**అనువాద సమన్వయం**

అరుణకుమార శివరాయ

**అడ్మినిస్ట్రేషన్**

యమ్. శోభా మయ్య

**డిజైన్ లేఔట్**

బేశూరు సుదర్శన

**అచ్చు ప్రతి దిద్దుబాటు**

సుగుణశ్రీ మద్దాల

**ముద్రణ**

స్పాన్ ప్రింట్, బెంగళూరు

**కవర్ ఫోటో**

అంతరపంటగా వేసిన వేరుశనగ కాయలను చూస్తున్న మదనపల్లి రైతులు

**ఫోటో**

ఎఎంఇఎఫ్

## లీసా మేగజైన్

**ఇతర ఎడిషన్లు**

లాటిన్ అమెరికన్, ఇండొనేసియన్, వెస్ట్ ఆఫ్రికన్ బ్రెజిలియన్ మరియు చైనీస్ ఎడిషన్

## లీసా ఇండియా మేగజైన్

**ఇతర ప్రాంతీయ ఎడిషన్లు**

హిందీ, ఒరియా, తమిళ్ & కన్నడ



ఈ మేగజైన్ నందలి అంశముల సాధ్యమైనంత ఖచ్చితత్వాన్ని కలిగి వుండుటకు ఎడిటర్లు అన్ని జాగ్రత్తలను తీసుకోవడం జరిగినది. వ్యక్తిగతంగా వ్రాసిన ఆర్టికల్స్‌కు ఆ రచయితలే బాధ్యత వహించెదరు. ఈ మేగజైన్ లోని ఆర్టికల్స్ ను ఫోటో కాపి తీసి మిగతా వారికి ఇవ్వడాన్ని ఎడిటర్స్ ప్రోత్సహిస్తారు.

మిసెరియార్ వారి తోడ్పాటుతో, ఎ.ఎం.ఇ.ఎఫ్. వారిచే ప్రచురితం.


## లీసా LEISA

www.leisaindia.org

లీసా అంటే తక్కువ ఉత్పాదకాలను ఉపయోగించి చేసేటటువంటి సుస్థిర వ్యవసాయం. ఇది సామాజిక మరియు సాంకేతిక పరమైన విషయాలను జోడించి రైతులు పర్యావరణాన్ని పరిరక్షిస్తూ తమ యొక్క ఉత్పాదకత మరియు ఆదాయాన్ని పెంచుకొనుట గురించి పనిచేస్తుంది. లీసా అనునది స్థానిక వనరులను మరియు సహజ ప్రక్రియలను సరియగు విధంగా ఉపయోగిస్తూ అవసరమైతేనే బాహ్య ఉత్పాదకాలు (ఇన్‌పుట్స్) ఉపయోగించుకొనుట గురించి తెలియజేస్తుంది. ఇది స్త్రీ పురుష రైతులు వారి విజ్ఞానం, నైపుణ్యం, విలువలు, సంస్కృతి మరియు సంస్థల ఆధారంగా సాధికారితను సాధించి భవిష్యత్‌ను నిర్మించుకొనుట కొరకు ఉపయోగపడుతుంది. అంతే కాక లీసా అనునది భాగస్వామ్య పద్ధతుల ద్వారా రైతుల మరియు ఇతరుల యొక్క సామర్థ్యాలను పెంపొందించి, మారుతున్న అవసరాలు మరియు పరిస్థితులకనుగుణంగా వ్యవసాయ వృద్ధిని సాధించుట లీసా లక్ష్యం. సాంప్రదాయ మరియు శాస్త్రీయ విజ్ఞాన పద్ధతులను జోడించి విధాన పరమైన నిర్ణయాలను ప్రభావితం చేసి తదుపరి అభివృద్ధికి సరియైన బాటను పరచడం ప్రధాన ఉద్దేశం. లీసా అనునది ఒక భావన, ఒక విధానము మరియు రాజకీయ సందేశము.

## ఎయమ్‌ఇ ఫౌండేషన్

www.amefound.org

**ఎయమ్‌ఇ** ఫౌండేషన్ దక్కన్ పీఠ భూమిలోని చిన్న, సన్నకారు రైతులతో కలిసి ప్రత్యామ్నాయ సాగు పద్ధతులను రూపొందించి, విజ్ఞానాన్ని పెంపొందించి, శిక్షణను అందించి, వివిధ అభివృద్ధి సంస్థలను అనుసంధానించి, అనుభవాలను పంచుకుంటుంది.


**ధర్మకర్తలు**

**చైర్మన్** : డా. ఆర్. ద్వారకీనాథ్

**కోశాధికారి** : శ్రీ ఎస్.ఎల్. శ్రీనివాస్

**సభ్యులు** : డా.విఠల్ రాజన్, డా.ఎం.మహదేవప్ప, డా.ఎన్.కె.సాంఘీ, డా.ఎన్.జి.హెగ్డే, డా.టి.ఎం.త్యాగరాజన్స్, ప్రొ.వి.వీరభద్రయ్య, శ్రీ చిరంజీవి సింగ్

**కార్యనిర్వాహక సంచాలకులు** : శ్రీ కె.వి.ఎస్. ప్రసాద్


## మిసెరియార్ MISEREOR

www.misereor.org

మిసెరియార్, అభివృద్ధి సహకారానికై 1958 లో స్థాపించబడిన జర్మన్ కాథోలిక్ బిషప్పుల సంస్థ. ఈ సంస్థ 50 ఏళ్ళకు పైగా ఆఫ్రికా, ఆసియా మరియు లాటిన్ అమెరికా దేశాలలో దారిద్ర్య నిర్మూలనకు కృషి చేస్తూఉన్నది. జాతి, మత, లింగ భేదాలతో నిమిత్తం లేకుండా, అవసరంలో ఉన్న ఏ మనిషికైనా మిసెరియార్ సంస్థ తోడ్పాటు లభిస్తుంది.

పేద ప్రజలు, ప్రతికూల పరిస్థితులలోఉన్నవారు స్వయంగా చేపట్టే ప్రయత్నాలకు మిసెరియార్ సహాయపడుతుంది. మిసెరియార్ స్థానిక సంస్థలతో: చర్చికి సంబంధించిన సంస్థలతో, ప్రభుత్వేతర సంస్థలతో, సామాజిక ఉద్యమాలతో మరియు పరిశోధనా సంస్థలతో కలిసి పనిచేస్తుంది. లబ్ధిదారులతో కలిసి ఈ భాగస్వామ్య సంస్థలు స్థానిక అభివృద్ధి విధానాల రూపకల్పనకు, ప్రాజెక్టుల అమలుకు తోడ్పడతాయి. ఈ విధంగా మిసెరియార్ సంస్థ, తన భాగస్వామ్య సంస్థలతో కలిసి నిరంతరం మారుతున్న సవాళ్ళకు ప్రతిస్పందిస్తుంది.

## ప్రియ పాఠకులారా,

ఈ డిసెంబర్ 2012 సంచికను మీముందుంచడం మాకెంతో ఆనందంగా ఉంది. జర్మనీకి చెందిన మిసెరియార్ సంస్థ మరియు వ్యవసాయ, గ్రామీణాభివృద్ధికై కృషిచేసే బ్యాంకులలో అగ్రగామి అయినటువంటి నాబార్డ్ సంస్థ, హైదరాబాద్ వారు ఈ సంచికకు ఆర్థిక తోడ్పాటునందించారు. వారికి మా ధన్యవాదాలు.

ఇటీవల, వ్యవసాయం లాభసాటిగా ఉండడంలేదని, అనిశ్చితంగా ఉందనీ, రైతులు, ముఖ్యంగా యువత వ్యవసాయేతర పనులకు వలసపోతున్నారు. ఈ ధోరణిని మరల్చాలని, యువత గ్రామాల్లోనే నివసిస్తూ మంచి ఉపాధి మార్గాన్ని పొందాలనీ, వారికి సుస్థిర వ్యవసాయ పద్ధతులలో శిక్షణ ఇచ్చే ప్రయత్నాలు జరిగాయి. ఉదాహరణగా ఎ.ఎం.ఇ.ఎఫ్. మరియు సంవాద వారి చొరవలు ఈ సంచికలో చేర్చడం జరిగింది. సాంప్రదాయ పద్ధతులలో నీటిని నిర్వహించుకోవడంలో రైతు అనుభవాలు కూడా ఈ సంచికలో చోటుచేసుకున్నాయి.

ఈ సంచిక మీకు నచ్చుతుందని మేము ఆశిస్తున్నాము. ఇందులోని వ్యాసాలపై మీ అమూల్యమైన అభిప్రాయాలను మేము తెలియగోరుతున్నాము. మీ అభిప్రాయాలను ఉత్తరం ద్వారా కానీ, ఈ–మెయిల్ (leisaindia@yahoo.co.in) ద్వారా కానీ, మా వెబ్సైట్ (www.leisaindia.org) ద్వారా కానీ మాకు తెలియచేయగలరు. మీ రైతుమిత్రులు ఎవరైనా ఈ పత్రిక చదవాలని మీరనుకుంటే, వారి పూర్తి చిరునామాను మాకు పంపగలరు. వారికి ఈ పత్రికను పంపడం మేము ఎంతో ఆనందంగా భావిస్తాము.

– సంపాదకులు



**గ్రామీణ యువతపై పెట్టుబడితో సామాజిక మూలధనాన్ని పెంపొందించడం**
**యువతకు సరైన శిక్షణ, అవకాశాలు ఇస్తే వారు ఆర్థిక, సామాజిక ప్రయోజనాలు రెండూ ఉన్న కార్యక్రమాలు చేపట్టగలుగుతారు. మానవ వనరుల మీద పెట్టే పెట్టుబడి అద్భుతమైన ఫలితాలను ఇవ్వగలదు. అది ఎలాగో ఎ.ఎం.ఇ.ఎఫ్. సంస్థ యువతతో కలిసి పనిచేసి చూపించింది.**
■ బి. వి. జోషి మరియు కె. వి. ఎస్. ప్రసాద్ 4



**యువ రైతులకు జీవనైపుణ్యాల, జీవనోపాధుల కళాశాల**
**రైతుకుటుంబాలలోని పిల్లలు వ్యవసాయం చెయ్యడానికి ఇష్టపడడంలేదు. వ్యవసాయం అంటే వెట్టి చాకిరీ అనీ, వట్టి దండగనీ వారి అభిప్రాయం. అయితే ఆ అభిప్రాయం తప్పని, సుస్థిరమైన వ్యవసాయ పద్ధతులలో రైతులకు శిక్షణ ఇచ్చి, వారు వ్యవసాయాన్ని సుస్థిరమైన జీవనోపాధి మార్గంగా గుర్తించేలా చేసింది 'బదుకు'.**
■ హెచ్. మంజునాథ్ 7

**సన్న, చిన్నకారు రైతులకు కావలసినది స్వేచ్ఛ, ఎంచుకోదగిన మార్గాలు కానీ, ఆర్థిక చేకూర్పు కాదు**
**జీవనాన్ని సాగించడానికి చిన్న, సన్నకారు రైతులకు రుణ సౌకర్యం మరియు సంబంధిత సేవల అవసరం చాలా ఉంటుంది. వీరికి వారి కుటుంబపోషణకు అవసరమైన స్వేచ్ఛ, వనరులు, నైపుణ్యాలు అందించగల సంస్థలు సెల్ఫ్ హెల్ప్ ఎఫినిటీ గ్రూప్స్ (ఎస్.ఎ.జి.ఎస్)., అంటే స్వయం సహాయక ఆపేక్ష బృందాలు.**
■ అలో సియుస్ ప్రకాష్ ఫెర్నాండెజ్ 10

**సాంప్రదాయ సామాజిక కట్టుబాట్ల నుండి నేర్చుకోవడం**
■ ఎస్.టి.ఎస్. రెడ్డి, ఎన్ వి హిరెమథ్, రాజా మొహమ్మద్ మరియు అశోక్ ఆలూర్ 14

**బోరుపంపులు లేని వ్యవసాయం**



**కర్ణాటక, కేరళ రాష్ట్రాల చుట్టుపక్కల ప్రాంతాల రైతులు చాలామంది వారి పంటలకు అవసరమైన నీటికోసం సాంప్రదాయ వాన నీటి సంరక్షణా నిర్మాణాలైన సురంగాలపై ఆధారపడుతున్నారు. ఈ సురంగాలు మనుషులు తవ్విన గుహలు. భూమ్యాకర్షణ శక్తి వలన నీరు ఈ గుహల గుండా ప్రవహిస్తుంది. కాబట్టి నీరు పారించడానికి ఎటువంటి కరెంటు కానీ, మరే ఇతర శక్తి కానీ అవసరం లేదు.**
■ శ్రీ పడ్రే 18

▪ బి. వి. జోషి మరియు కె. వి. ఎస్. ప్రసాద్

# గ్రామీణ యువతపై పెట్టుబడితో సామాజిక మూలధనాన్ని పెంపొందించడం




▪ ప్రయోగాల ద్వారా నేర్చుకోవడం

**యువతకు సరైన శిక్షణ, అవకాశాలు ఇస్తే వారు ఆర్థిక, సామాజిక ప్రయోజనాలు రెండూ ఉన్న కార్యక్రమాలు చేపట్టగలుగుతారు. మానవ వనరుల మీద పెట్టే పెట్టుబడి అద్భుతమైన ఫలితాలను ఇవ్వగలదు. అది ఎలాగో ఎ.ఎం.ఇ.ఎఫ్. సంస్థ యువతతో కలిసి పనిచేసి చూపించింది.**

కర్ణాటక రాష్ట్రం కోలార్ జిల్లాలోని బలమంది గ్రామంలో నివసించే రమేష్ కుమార్ ఎంతో ఉత్సాహవంతుడైన యువకుడు. రమేష్ తల్లిదండ్రులు మెట్ట పంటలైన రాగి, ఆముదం, వేరుశనగ, సజ్జ మరియు సామ పంటలు పండించేవారు. వారిది రైతు కుటుంబమే అయినప్పటికీ, రమేష్ కుమార్ కి వ్యవసాయం అంటే ఆసక్తి లేదు.

కానీ రమేష్ తండ్రి చనిపోవడంతో అతని జీవితం మలుపుతిరిగింది. కుటుంబ భారం రమేష్ మీద పడింది. డిగ్రీ చదివి ఉండడం వలన సహజంగానే అతను ఉద్యోగ ప్రయత్నాలు చేశాడు. సెక్యూరిటీ గార్డుగా, బేకరీలో, గేరుల కంపెనీలో ...ఇలా రకరకాల ఉద్యోగాలు చేశాడు. అయితే ఆ వచ్చే జీతం అతని కుటుంబ అవసరాలకు ఏమాత్రం సరిపోకపోవడంతో అతను తిరిగి తన స్వగ్రామానికి వచ్చేశాడు.

## ఫీల్డులో నేర్చుకోవడం

మైరాడా అనే ప్రభుత్వేతర సంస్థ, చదువుకుని ఉన్న కారణంగా రమేష్ ని ఒక స్వయం సహాయక బృందానికి 'బుక్ రైటర్' గా నియమించింది. ఒక ఏడాది తిరిగేసరికి అతను ఆ ప్రాంతంలో అమలౌతున్న అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొనడం జరిగింది. అందువలన అతనికి రైతులతో మాట్లాడి, వ్యవసాయం గురించి తెలుసుకునే అవకాశం కలిగింది. అతనికీ వ్యవసాయం పట్ల ఆసక్తి పెరిగి తన పొలంలోనూ పంటలు పండించాలన్న కోరిక మొదలైంది. 2007 – 08 లో సుస్థిర వ్యవసాయాన్ని ప్రోత్సహించడానికి ఎ.ఎం.ఇ. ఫౌండేషన్ సంస్థ ఆ ప్రాంతంలో పనిచేయడం మొదలుపెట్టింది.

అజోల్లా, వెర్మీకంపోస్టు (వానపాము ఎరువు తయారీ) వంటి టెక్నాలజీలు ఈ ప్రాంత రైతులకు పరిచయం చేయబడ్డాయి. వ్యవసాయంలో ఆసక్తి, ఉత్సాహం ఉన్న రమేష్ ను ఎ.ఎం.ఇ.ఎఫ్. సంస్థ గుర్తించి, ఈ టెక్నాలజీలను రైతులకు పరిచయం చెయ్యడానికి అతని సహాయం తీసుకుంది. ముందుగా అతనికి అజోల్లా సాగులోను, వెర్మీకంపోస్టు తయారీలోనూ శిక్షణ ఇచ్చింది. ఇతర రైతులకు శిక్షణ ఇచ్చేముందు రమేష్ ఆ టెక్నాలజీలను ప్రయోగాత్మకంగా తన పొలంలోనే మొదలుపెట్టాడు. ఆ చుట్టుపక్కల చాలా సేంద్రీయ పదార్థం లభ్యమవుతూ ఉండడంవలన అతను రెండు వెర్మీకంపోస్టు యూనిట్లను మొదలుపెట్టాడు. ముందు చిన్నగా మొదలుపెట్టి క్రమంగా చాలా వెర్మీకంపోస్టు తయారుచేసి రాగి పంటకు వేశాడు. ఎకరానికి 12 క్వింటాళ్ళ దిగుబడి రావడం చూసి రమేష్ ఆశ్చర్య పోయాడు. అటు తర్వాత అతను ఎంతోమంది రైతులకు వెర్మీకంపోస్టు తయారీ గురించి, అజోల్లా వినియోగం గురించి తెలియచెప్పాడు.

ఆ సంవత్సరం భూసారం పెంపుకి చెరువు మట్టిని వేయించే ప్రాజెక్టులో కూడా రమేష్ పాలుపంచుకున్నాడు. అతను శిక్షణ తీసుకున్నాక ఆ చుట్టపక్కల ఉన్న 12 గ్రామాలలో 15 శిక్షణాకార్యక్రమాలను నిర్వహించాడు. దాదాపు 20 స్వయంసహాయక బృందాల సభ్యులు చెరువు మట్టితో వారి భూసారాన్ని పెంచుకోవడానికి సహాయపడ్డాడు. ఈ విధంగా అనేక విషయాలలో రైతులకు దారి చూపెడుతూ నిరంతరం వారితో మెలుగుతూ ఉండడం వలన అతనికి క్షేత్ర స్థాయి పరిస్థితులపై మంచి అవగాహన ఏర్పడింది. అతనికి వ్యవసాయంపై నమ్మకం పెరిగింది.

అదే సమయంలో ఎ.ఎం.ఇ.ఎఫ్. సంస్థ గ్రామీణ యువతకు సుస్థిర వ్యవసాయంలో శిక్షణ ఇవ్వడం మొదలుపెట్టింది. తాము చేపట్టిన కార్యక్రమాలు సుస్థిరంగా ఉంచడానికి ఎ.ఎం.ఇ.ఎఫ్. సంస్థ సామాజిక మూలధనాన్ని పెంపొందించే మార్గాన్ని అవలంభించింది.

2008 లో ఎ.ఎం.ఇ.ఎఫ్. సంస్థ రమేష్ ను గుర్తించి షార్ట్ టర్మ్ ట్రైనింగ్ ఆఫ్ ఫెసిలిటేటర్స్ కార్యక్రమంలో శిక్షణనిచ్చింది.పదిహేను రోజుల ఈ శిక్షణా కార్యక్రమం రైతు క్షేత్ర పాఠశాల పద్ధతిలో కొనసాగి ఫెసిలిటేటర్ల నైపుణ్యాలను పెంచింది. ఈ కార్యక్రమంలో భాగంగా రమేష్ ప్రాకృతిక వ్యవసాయం గురించి ఎన్నో విషయాలు తెలుసుకున్నాడు. ముఖ్యంగా ఈ శిక్షణా కార్యక్రమంలో ఆగ్రో ఇకోసిస్టం ఎనాలిసిస్ (ఎ.ఇ. ఎస్.ఎ.) వంటి ఆచరణాత్మక పద్ధతుల ద్వారా, చిన్న చిన్న అధ్యయనాలు, దీర్ఘ కాలం సాగిన ప్రయోగాల ద్వారా రమేష్ వనరుల నిర్వహణ మరియు చీడపీడల యాజమాన్యంలోని వివిధ అంశాలను అర్థం చేసుకున్నాడు. వ్యవసాయం పట్ల రమేష్ దృక్పథం మారింది. అతనికి

# సస్టైనబుల్ అగ్రికల్చర్ ప్రోమోటర్లుగా గ్రామీణ యువతకు శిక్షణ

మారిన దృక్పధాల ద్వారా వ్యవసాయ పద్ధతులలో మార్పు తీసుకుని రావాలంటే సీజను మొత్తం కొనసాగే రైతు క్షేత్ర పాఠశాల ఎంతో ఉపయోగకరమైన ప్రక్రియ. ఇందు కొరకు రైతు క్షేత్ర పాఠశాల ప్రక్రియలో బాగా శిక్షణ పొందిన కార్యకర్తల అవసరం ఎంతో ఉంది. ఎ.ఎం.ఇ.ఎఫ్. సంస్థ స్థానిక యువతకు ఎఫ్.ఎఫ్.ఎస్. ప్రక్రియలో శిక్షణ ఇవ్వాలనుకున్నప్పుడు, వారిలో చాలా మందికి వ్యవసాయం అంటే ఆసక్తి లేనట్లు గుర్తించింది. కానీ గ్రామాలలో సుస్థిర వ్యవసాయాన్ని కొనసాగించి, దాన్ని వ్యాపింప చేయగల సమర్ధత వారికే ఉండడం వలన, ఎ.ఎం.ఇ.ఎఫ్. సంస్థ కొంతమంది యువకులను గుర్తించి వారికి ఈ ప్రాతిపదికలపై శిక్షణ ఇవ్వడం మొదలుపెట్టింది.

- ఉత్తమ వ్యవసాయ పద్ధతులను అనుభవపూర్వకంగా తెలుసుకున్నప్పుడే యువతకు వ్యవసాయంలో ఆసక్తి కలుగుతుంది. వారికి ఆ అనుభవాన్ని రైతు క్షేత్ర పాఠశాలలే కలుగ చేస్తాయి.
- యువత వారి సమాజంలో నాయకత్వ పాత్రను కోరుకుంటుంది. కేవలం వ్యవసాయ పద్ధతులను ఆచరించడంలోనే కాక ఎఫ్.ఎఫ్.ఎస్. వంటి బోధనా ప్రక్రియలలో భాగస్వాములుగాను, గ్రామీణ వ్యవసాయ మార్గదర్శకులగాను వ్యవహరించడానికి అవసరమైన సామర్ధ్యాలను పెంచడం ద్వారా ఇది సాధ్య పడుతుంది.
- విలక్షణంగా గుర్తింపబడాలని యువత కోరుకుంటుంది. – ప్రాకృతిక వ్యవసాయ పద్ధతులు వారిని విలక్షణంగా ఉండేటట్లు చేయడమే కాక వారికి అనేక విధాలైన ప్రయోజనాలను కలుగచేస్తాయి.
- యువత ప్రత్యేకమైన బోధనా పద్ధతులను ఇష్టపడుతుంది. – బోధనా ప్రక్రియలలో అధ్యయనాలు, సామూహిక అభ్యాసాలు, ఆటలు వంటివి యువతకు నచ్చుతాయి. ఎ.ఎం.ఇ.ఎఫ్. వారి రైతు క్షేత్ర పాఠశాలలు, పార్టిసిపేటరీ టెక్నాలజీ డెవలప్మెంట్ (పి.టి.డి.) ప్రక్రియలు అటువంటి పరిస్థితులను ఎన్నింటినో కల్పిస్తాయి.

యువతను వ్యవసాయ మార్గదర్శకులగాను, శిక్షణా సహాయకులుగాను తీర్చిదిద్దడానికి లోతైన, అనుభవపూర్వకమైన, మధ్యకాలిక, దీర్ఘ కాలిక శిక్షణా కార్యక్రమాలను ఎ.ఎం.ఇ.ఎఫ్. సంస్థ నిర్వహించింది. (15 రోజుల స్వల్ప కాలిక ఫెసిలిటేటర్ల ట్రైనింగ్ మరియు సీజను మొత్తం కొనసాగే ఫెసిలిటేటర్ల ట్రైనింగ్)

ఈ యువత ఆ చుట్టుపక్కల గ్రామాలనుండి ఎంపిక చేయబడతారు. శిక్షణ అనంతరం, వీరు వారి వారి గ్రామాలకు వెళ్ళి, వారి గ్రామాలలోను, వారి ప్రక్క గ్రామాలలోను వ్యవసాయ మార్గదర్శకులగా పనిచేస్తారు. ప్రాకృతిక వ్యవసాయం చేపట్టడంతో బాటు, వారు రైతు క్షేత్ర పాఠశాలల వంటి ప్రక్రియలను చేపట్టే నిర్వహణా నైపుణ్యాలను కూడా అలవరచుకుంటారు.

ఈ శిక్షణలో భాగంగా వారు రైతు క్షేత్ర పాఠశాలలలోను, విజ్ఞాన యాత్రలు, ఫీల్డ్ డేస్ వంటి కార్యక్రమాలలోనూ పాలుపంచుకుంటారు. అభివృద్ధి కార్యక్రమాలలో వారు సస్టైనబుల్ అగ్రికల్చరల్ ప్రొమోటర్లుగా వ్యవహరిస్తారు.

ప్రాకృతిక వ్యవసాయానికి సంబంధించిన విషయాలు బాగా అర్ధం చేసుకుని, సాంకేతిక, సామాజిక, నిర్వహణా నైపుణ్యాలను పెంపొందించుకుని ప్రత్యామ్నాయ ప్రాకృతిక వ్యవసాయం చేపట్టడమే కాక వ్యవసాయ మార్గదర్శకులగా వ్యవహరిస్తూ బోధనా కార్యక్రమాలను కూడా నిర్వహిస్తూ ఉంటారు. ఫలితంగా, వారు వారి సమాజంలో మరింత మన్నన పొందుతారు. మంచి జ్ఞానాన్ని సంపాదించిన వీరు వారి సమాజానికి ఎప్పటికీ ప్రయోజనకారులుగా నిలుస్తారు. అంతేకాక వీరివల్ల కొత్త కార్యక్రమాలు అమలు చెయ్యడానికి అయ్యే ఖర్చు కూడా తగ్గుతుంది.



■ రైతులకు శ్రీ వరి సాగులోని మెళకువలు వివరిస్తున్న రమేష్

ఇప్పటివరకూ 500 మంది గ్రామీణ యువకులకు శిక్షణ ఇచ్చి వారిని వివిధ కార్యక్రమాలలో చేర్చుకోవడం జరిగింది. మూడు దక్షిణాది రాష్ట్రాలలో శ్రీ వరి సాగును ప్రోత్సహించడానికి ఎ.ఎం.ఇ.ఎఫ్. సంస్థ చేపట్టిన కార్యక్రమాలలో వీరు క్రియా శీలకంగా పాల్గొన్నారు. వీరు ఎ.ఎం.ఇ.ఎఫ్. సంస్థలోను, ఇతర ప్రభుత్వేతర సంస్థలలోనూ స్థానిక రిసోర్స్ పర్సన్స్ (నిపుణులు) గా వ్యవహరించడమే కాక, ఆత్మా (ఎ.టి.ఎం.ఎ.) పాఠశాలల వంటి ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలలో కూడా స్థానిక నిపుణులుగా పాల్గొన్నారు.



▪ ప్రయోగాల ద్వారా నేర్చుకోవడం

వ్యవసాయంలో ప్రయోగాలు చేపట్టాలన్న ఆసక్తి, అభిలాష పెరిగాయి.

ఉత్తమ వ్యవసాయ పద్ధతులను అనుభవపూర్వకంగా తెలుసుకున్నప్పుడే యువతకు వ్యవసాయంలో ఆసక్తి కలుగుతుంది – వారికి ఆ అనుభవాన్ని రైతు క్షేత్ర పాఠశాలలు కలుగచేస్తాయి.

రమేష్ 2009–10 సంవత్సరంలో శ్రీ వరి సాగు పద్ధతి నేర్చుకుని ఆ చుట్టుపక్కల 15 గ్రామాలలోని రైతులకు శ్రీ వరి సాగులో శిక్షణ నిచ్చాడు. స్వయంగా తన పొలంలో కూడా ఆచరించి సత్ఫలితాలు పొందాడు.

ఇప్పుడు రమేష్ బలమండె గ్రామ పంచాయతి లోని ఐదు గ్రామాలలో సస్టైనబుల్ అగ్రికల్చర్ ప్రొమోటర్ (ఎస్.ఎ.పి.) గా పనిచేస్తూ, ఆ ప్రాంతంలోని 12,000 మంది రైతులకు సుస్థిర వ్యవసాయ పద్ధతులను పరిచయం చేస్తున్నాడు. రమేష్ టమాటో, రాగి, వరి, పేరుశనగ పంటల మీద అనేక రైతు క్షేత్ర పాఠశాలలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నాడు.

## నలుదెసలా వ్యాప్తి

మంచి విషయ పరిజ్ఞానం, నైపుణ్యాలు కలిగి ఉండడం వలన రమేష్ కు ఆ ప్రాంతంలో మంచి రిసోర్స్ పర్సన్ గా పేరు వచ్చింది. వ్యవసాయ, ఉద్యానవన, పశుసంవర్ధక శాఖల వంటి ప్రభుత్వ శాఖలు అతడిని గుర్తించాయి. రమేష్ రైతు క్షేత్ర పాఠశాలలో స్థానిక విషయ నిపుణుడిగా వ్యవహరించాడు. అంతేకాక, కర్నాటక ప్రభుత్వం అమలు చేసిన ఆత్మా (ఎ.టి.ఎం.ఎ. – అగ్రికల్చర్ టెక్నాలజీ మానేజ్మెంట్ ఏజన్సీ) పథకం కింద పేరుశనగ రకాలను విజయవంతంగా పరీక్ష చేశాడు.

రమేష్ కేవలం వ్యవసాయం ద్వారా లాభాలు ఆర్జించడమే కాక, ఇతర రైతులు సుస్థిర వ్యవసాయ పద్ధతులు పాటించేలా కూడా ప్రోత్సహిస్తున్నాడు. వ్యవసాయాన్ని జీవనోపాధిగా ఎంచుకోమని రమేష్ యువతకు నచ్చచెబుతున్నాడు. యువతను వ్యవసాయం వైపు మళ్లించడానికి అతడు ప్రతి సంవత్సరం వారిని కూడగట్టుకుని కృషి మేళా (వ్యవసాయ ప్రదర్శన)కు తీసుకుని వెడతాడు. అంతేకాక వ్యవసాయానికి అవసరమైన ఉత్పాదకాల కొరకు రైతులకు 'రైత సంపర్క కేంద్ర? (ఆర్.ఎస్.కే.) కు అనుసంధానం చెయ్యడానికి సహాయపడతాడు. ఇప్పటి వరకూ వివిధ పథకాల కింద దాదాపు 150 మంది రైతులు ఈ శాఖల నుండి లబ్ది పొందారు.

ఈ రోజు రమేష్, తన గ్రామంలోనే, తన కుటుంబంతో ఆనందంగా జీవిస్తున్నాడు. ప్రయోజనకరమైన జీవితం గడుపుతున్నందుకు అతని ఆత్మ గౌరవం పెరిగింది. తన తోటి వారిచే అతడు అంకిత భావం, ప్రయోగాత్మక ధోరణి కల నాయకుడిగా గుర్తింపబడ్డాడు. ఇంక అతడి గ్రామంలోని యువతకు రమేష్ ఆదర్శం అంటే ఆశ్చర్యమేముంది!

**AME Foundation**
No. 204, 100 Feet Ring Road,
3rd Phase, Banashankari 2nd Block, 3rd Stage,
Bangalore - 560 085, India.

E-mail: amebang@giasbg01.vsnl.net.in

**Acknowledgements**
*Inputs provided by Mr. Arun Kumar, AMEF and Mr. Ramesh are gratefully acknowledged.*

ఆంగ్ల మూలం: లీసా ఇండియా సంపుటి 13, సంచిక 1 , మార్చి, 2011

హెచ్. మంజునాథ్

# యువ రైతులకు జీవనైపుణ్యాల, జీవనోపాధుల కళాశాల



**రైతుకుటుంబాలలోని పిల్లలు వ్యవసాయం చెయ్యడానికి ఇష్టపడడంలేదు. వ్యవసాయం అంటే వెట్టి చాకిరీ అనీ, వట్టి దండగనీ వారి అభిప్రాయం. అయితే ఆ అభిప్రాయం తప్పని, సుస్థిరమైన వ్యవసాయ పద్ధతులలో రైతులకు శిక్షణ ఇచ్చి, వారు వ్యవసాయాన్ని సుస్థిరమైన జీవనోపాధి మార్గంగా గుర్తించేలా చేసింది 'బదుకు'.**

వ్యవసాయ భూమి పతనమైపోవడం, నీరు దుర్వినియోగమవ్వడం, విషపూరితమైన రసాయనాలను విచక్షణారహితంగా వినియోగించడం, పర్యావరణానికి హాని కలిగించే పర్యాటకం, ఎక్కువ శక్తిని వినియోగించే ఉత్పత్తి పద్ధతుల వంటివి వాతావరణంలో సంభవిస్తున్న పెను మార్పులకు కారణం అవుతున్నాయి. అంతేకాక రైతులకు, చేతివృత్తులవారికి, ఆదివాసీ తెగలకు, అసంఘటిత రంగంలోని పనివారికీ తీరని వ్యధను, దారిద్ర్యాన్ని మిగులుస్తున్నాయి. అందువలన పర్యావరణ హితమైన జీవనోపాధి మార్గాల అవసరం ఎంతో ఉంది. ఇందుకు తగిన పరిష్కారాలను వెతికే దిశలో చేసిన ఒక చిరు ప్రయత్నమే 'బదుకు'.

'బదుకు' (అంటే జీవనం, మనుగడ) అన్నది 'సంవాద? అనే స్వచ్ఛంద సంస్థ ప్రోత్సహించిన జీవనైపుణ్యాల, జీవనోపాధుల కళాశాల. సంవాద సంస్థకు 21 సంవత్సరాలు యువతతో కలిసి పనిచేసిన అనుభవం ఉంది. బెంగుళూరు చుట్టుపక్కల ప్రాంతంలోని యువత, ముఖ్యంగా దళిత వర్గాలకు చెందిన యువకులు ఆర్థికంగా, సామాజికంగా ఎదుర్కొంటున్న సమస్యల గురించి రెండు సంవత్సరాల పాటు సాగిన చర్చల ఫలితంగా ఈ కళాశాల ఏర్పడింది. ప్రత్యామ్నాయ టెక్నాలజీల ద్వారా, ప్రత్యామ్నాయ బోధనా పద్ధతులద్వారా పర్యావరణపరంగా, సామాజికపరంగా ఎదురౌతున్న సమస్యలకు పరిష్కారాలను చూపగల సుస్థిరమైన జీవనోపాధులు, వృత్తి వ్యాపారాలను పెంపొందించడానికి ఈ ప్రయత్నం ద్వారా మేము కృషిచేస్తున్నాము.

ప్రస్తుతం మనం ఎదుర్కొంటున్న ముఖ్యమైన సామాజిక, జీవావరణ సమస్యలకు పరిష్కారం చూపే అర్థవంతమైన జీవనోపాధులను ఆవిష్కరించడానికి చేసే ప్రయత్నమే 'బదుకు'. బదుకు కళాశాల యువతకు వారి క్రియాశీలతను సృజనాత్మకమైన, ఆదాయాన్ని సమకూర్చగల పనులలో పెట్టే త్రోవను చూపుతుంది. సుస్థిరమైన జీవనోపాధులు కల్పించడానికి ప్రత్యామ్నాయ టెక్నాలజీలను దృక్పథాలను అవలంబించే ఈ అసాధారణమైన కళాశాల 'ప్రత్యామ్నాయ జీవనోపాధుల'లో కోర్సులను నిర్వహిస్తుంది. గత మూడేళ్ళలో మేము సుస్థిర వ్యవసాయం, అర్బన్ రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ సొల్యూషన్స్ (పట్టణాల్లో వాననీటి సంరక్షణా పద్ధతులు), ఎడ్యుకేషన్ ఫర్ సోషల్ చేంజ్ (కళాశాల అధ్యాపకులకు సామాజిక మార్పు గురించి ఇచ్చే శిక్షణ) మరియు చైల్డ్ కేర్ మానేజ్మెంట్ (శిశు సంరక్షణా నిర్వహణ)అన్న కోర్సులకు రూపకల్పన చేసి, నిర్వహించాము.

## సుస్థిర వ్యవసాయ శిక్షణ

నేటి తరానికి వ్యవసాయం అంటే గౌరవం లేకుండా పోతోంది. వ్యవసాయం అంటే వెట్టిచాకిరీ అనే భావిస్తున్నారు. అందువలన రైతు కుటుంబాలకు చెందిన పిల్లలు కూడా వ్యవసాయం చేయడానికి ఇష్టపడడంలేదు. కొంతమంది చిన్నతరహా రైతులు వారి పొలాలను పెద్ద రైతులకు కౌలుకి ఇచ్చేస్తున్నారు. కానీ సుస్థిరమైన జీవనానికి మసనోబు ఫుకోకా సూచించిన సూత్రాల ఆధారంగా మేము నిర్వహించే సుస్థిర వ్యవసాయ కోర్సులు యువతకు వ్యవసాయం మీద ఒక సరికొత్త దృక్పథాన్ని ఏర్పరుస్తాయి. పెరుగుతున్న ఇన్పుట్ (ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు వంటివి) ధరలు, అతివృష్టి & అనావృష్టి పరిస్థితులు, క్షీణిస్తున్న నేలలు, స్థిరంగాలేని మార్కెట్లవంటి సమస్యల నడుమ చిక్కుకున్న రైతులకొరకు ఈ కోర్సులు ఉద్దేశింపబడ్డాయి.

సుస్థిర వ్యవసాయ కోర్సును మేము 2008 –09 సంవత్సరంలో ప్రారంభించాము. 30 రోజులపాటు సాగే ఈ శిక్షణా కార్యక్రమం రైతులకు, సేంద్రీయ పద్ధతులకు, మిశ్రమ పంట విధానానికి మారడానికి, విలువవృద్ధి మరియు ఆర్గానిక్ సర్టిఫికేషన్ (సేంద్రీయ ధృవీకరణ) చేపట్టడానికి అవసరమైన నైపుణ్యాలను, పరిజ్ఞానాన్ని అందిస్తుంది. సేంద్రీయ రైతులను, వినియోగదారులను కలిసి మాట్లాడడం, మార్కెటింగ్ ఔట్లెట్లను సందర్శించడం, అక్కడివారితో మాట్లాడడం, 'సేంద్రీయానికి పది మెట్లు' అన్న సూత్రాన్ని ఒక పద్ధతి ప్రకారం అమలుచేయడం అన్నవి ఈ శిక్షణా కార్యక్రమంలో ముఖ్యమైన అంశాలు.

అయిదు ఎకరాలలోపు భూమి ఉన్న, లేదా భూమిలేని వ్యవసాయ కుటుంబాలకు చెందిన యువతకు సుస్థిరమైన వ్యవసాయ పద్ధతులలో శిక్షణ ఇచ్చి, చిన్న తరహా వ్యవసాయం ఎంత

లాభదాయకమైన, సుస్థిరమైన ఉపాధి మార్గమో చూపించడం జరుగుతుంది. సేంద్రీయ వ్యవసాయాన్ని వ్యవసాయ ఆధారిత వివిధీకరణతో జోడించడం జరుగుతుంది. సుస్థిర వ్యవసాయం గురించి – సుస్థిర వ్యవసాయం అంటే ఏమిటో, వ్యవసాయాన్ని సుస్థిరంగా ఎలాచేసుకోవాలో, సేంద్రీయ వ్యవసాయానికి మారడంలోని సాధకబాధకాలు తెలుసుకోవాలంటే ఆ శిక్షణ, ఒక పంట కాలం కొనసాగాలి. పంట మిశ్రమాలు, దిబ్బెరువు, ద్రవరూపంలోని సేంద్రీయ ఎరువులు, పెరటి తోటలు, బయో పెస్టిసైడ్లు (జీవ కీటకనాశాకాలు), భూమిలోని తేమ మరియు భూసారం, నీటి పరిరక్షణ వంటి విషయాలకు సంబంధించిన నైపుణ్యాలు, పరిజ్ఞానం ఈ కోర్సులో భాగంగా ఉంటాయి. 24 రోజులు జరిగే ఈ కోర్సు దాదాపు ఆరు నెలల పంటకాలం పొడవునా విస్తరిల్లి ఉంటుంది.

## శిక్షణాకాలం అనంతరం చేపట్టిన చర్యలు

శిక్షణ పూర్తయ్యాక మేము క్రమం తప్పకుండా రైతుల పొలాలకు వెళ్లి మా విద్యార్థులను, వారి కుటుంబ సభ్యులను కలుస్తూ ఉంటాము. శిక్షణ పూర్తయ్యాక వారి పొలాలకు వెళ్లి వారికి అవసరమైన సలహాలను, సూచనలను అందచేయడం వలన వారు స్పష్టమైన అవగాహనతో, ధైర్యంగా సుస్థిరమైన వ్యవసాయానికి సులభంగా మారగలిగారు. వారు తెలుసుకున్న జ్ఞానాన్ని వారి పొలాల్లో ఆచరణలో పెట్టడానికి మా క్షేత్ర సందర్శనలుఎంతగానో తోడ్పడ్డాయి.

## ఉత్పత్తిని దాటి ముందుకు వెళ్ళడం

రైతులు పండించిన ఉత్పత్తికి మంచి ధర అందించడానికి మేము ఒక ప్రత్యేకమైన కార్యక్రమాన్ని చేపట్టాము. 'హసిరు సంతె' అన్నది సేంద్రీయ ఉత్పత్తులను కొనే వినియోగదారులు మరియు వారి అవసరాల మేరకు ఆహారాన్ని 'సురక్షితంగా' పండించే సేంద్రీయ రైతులు కలుసుకునే వేదిక. 'హసిరు సంతె' ఈ లక్ష్యాలతో ఏర్పడడం జరిగింది:–

1) సురక్షితమైన, ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించడం.

2) పర్యావరణ హితమైన ఆచరణ పద్ధతులను ప్రోత్సహించడం.

3) దళారులను తప్పించి రైతులకు మంచి ధర ఇప్పించడం

4) పరస్పర నమ్మకాన్ని పెంపొందించడం.

5) ఆహార ఉత్పత్తిదారులెవరో తెలుసుకోవడం వినియోగదారుల హక్కని తెలియచెప్పడం కోసం.

6) ఆహార ఉత్పత్తి వితరణ స్థానికంగా జరిగేలా చూడడం.

'హసిరు సంతె' నెలకొకసారి నిర్వహించబడుతుంది. 'సంవాద'కు చెందిన అయిదుగురు రైతులు కొంతకాలంగా హసిరు సంతలో పాల్గొని సేంద్రీయ ఉత్పత్తులను అందిస్తూనే ఉన్నారు. మా రైతులు కూరగాయలతో సహా వివిధ రకాల సేంద్రీయ ఆహారపు అమ్మకాలు జరిపారు. బ్రేక్ఫాస్ట్ సీరియల్స్ (అల్పాహారానికి పనికివచ్చే కాయధాన్యాలు), ఊరగాయలు, పండ్లు, లేపనాలు, పౌష్టిక విలువలుకల చిరు ధాన్యాలు, తినుబండారాలు, పానీయాలు, నాటు గుడ్లు, కంపోస్టు వంటి ఉత్పత్తులు అమ్మకానికి పెట్టడం జరిగింది. ఈ ఉత్పత్తులన్నీ కూడా పి.జి.ఎస్. (పార్టిసిపేటరీ

■ **ఆహార భద్రతను కల్పించే 'అద్భుత'మైన చిరుధాన్యాలను ప్రదర్శిస్తున్న సురేంద్ర**





■ చిన్న పొలంలో పెద్ద మార్పును తీసుకొస్తున్న గోపాల్

గ్యారంటీ స్కీం అంటే భాగస్వామ్య గ్యారంటీ పథకం) పద్ధతిలో ధృవీకరించబడినవే.

### ఫలితాలు

చాలామంది యువకులు వారు శిక్షణాకాలంలో తెలుసుకున్న విషయాలను వారి పొలాలలో ఆచరించి మంచి ఫలితాలు సాధిస్తున్నారు. ఈ కోర్సు ద్వారా వారు 24.72 % వరకూ సుస్థిరతను సాధిస్తున్నారు. శిక్షణాకాలం ముందు, తరువాత ఈ రైతుల పొలాలలోని సుస్థిరత లెక్కగట్టబడుతుంది. సస్టెయినబిలిటీ క్వాంటిఫికేషన్ (ఎస్.క్యు.) అంటే సుస్థిరత పరిగణన స్థాయి, శిక్షణకు ముందు 32.42 % ఉంటే శిక్షణాకాలం తరువాత అది 57.14 % కి పెరిగింది.

ఈ పరిజ్ఞానాన్ని వారి పొలాలలో ఉపయోగించిన రైతులు ఎంతోమంది ఉన్నారు. ఉదాహరణకి సురేంద్ర రెండు పంటలు – వరి, రాగి మీద ప్రయోగాలు చేసి తన పొలానికి సరిపోయే 5 రకాల వరిని, ఒక రాగి రకాన్ని గుర్తించాడు. అతడు కుందేళ్ళ పెంపకాన్ని, వెర్మీకంపోస్టు తయారీని, అజోల్లా సాగునీ కూడా చేపట్టాడు. వారి గ్రామం మొత్తాన్ని సేంద్రీయంగా మార్చడానికి సురేంద్ర ఇతర రైతులతో కలిసి కృషిచేస్తున్నారు.

ఇప్పుడు ఈ కార్యక్రమం ఒక కోర్సు స్థాయినుండి ఒక ప్రభావితం చేసే నమూనా స్థాయికి ఎదిగింది. శిక్షణ పొందిన రైతులు ఇతర యువ రైతులను కూడగట్టి వారి పొలాలలోనే శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. శిక్షణ పొందిన రైతులు ఇప్పుడు మా శిక్షణా కార్యక్రమాలలో సలహాదార (కన్సల్టెంట్) రైతులుగా పనిచేస్తున్నారు.

### భవిష్యత్తుపై ఆశ

'నేను సేంద్రీయ రైతునైనందుకు గర్వపడుతున్నాను'

'నేను సుస్థిరమైన దిగుబడులు సాధించాను'

'నేను మూలికా ఔషధాల అమ్మకం ద్వారా లక్షన్నర రూపాయలు సంపాదించాను. ఇంకా నేను నా పిల్లలను చదివించుకోగలుగుతున్నాను'

'నేను నా భూమిని అమ్మను. నేను నా భూమిని సేంద్రీయ క్షేత్రంగా మారుస్తాను'

'స్థానిక విత్తనాలను ఇచ్చిపుచ్చుకోవడానికి నేను సామూహిక విత్తన నిధిని ఏర్పాటు చేస్తాను'

ఇవీ 'భావసంగమం' కార్యక్రమం – 'సంవాద' లో శిక్షణ పొందిన యువరైతుల సమ్మేళనంలో వినిపించిన మాటలు. మా కృషి ఫలిస్తున్నందుకు మాకు చాలా ఆనందంగా ఉంది. ఈ యువ రైతులు తమ తమ పొలాలలో సేంద్రీయ ఆచరణ పద్ధతులను పాటించడమే కాక గ్రామంలోని ఇతర రైతులను కూడా ఈ దిశలో ప్రోత్సహిస్తున్నారు. మేము మొదలుపెట్టిన ఈ ప్రయత్నం మరింత విస్తరించి, మన పర్యావరణాన్ని, ప్రజలను కాపాడాలన్నది మా ఆకాంక్ష.

**Manjunath H**
Program Convenor
Samvada, Baduku College,
No. 1900 Geetha Badavane,
Near Kempegowda Circle, Ijoor,
Ramanagara, Karnataka.

ఆంగ్ల మూలం: లీసా ఇండియా సంపుటి 13, సంచిక 1 , మార్చి, 2011

www.leisaindia.org





# సన్న, చిన్నకారు రైతులకు కావలసినది స్వేచ్ఛ, ఎంచుకోదగిన మార్గాలు కానీ, ఆర్థిక చేకూర్పు కాదు

**జీవనాన్ని సాగించడానికి చిన్న, సన్నకారు రైతులకు రుణ సౌకర్యం మరియు సంబంధిత సేవల అవసరం చాలా ఉంటుంది. వీరికి వారి కుటుంబపోషణకు అవసరమైన స్వేచ్ఛ, వనరులు, నైపుణ్యాలు అందించగల సంస్థలు సెల్ఫ్ హెల్ప్ ఎఫినిటీ గ్రూప్స్ (ఎస్.ఎ.జి.ఎస్)., అంటే స్వయం సహాయక ఆపేక్ష బృందాలు.**

కర్ణాటక రాష్ట్రంలోని గదగ్ తాలూకాలో, 1904 సంవత్సరంలో మొట్ట మొదటి సహకార సంఘం మొదలైన నాటినుండి ఆర్థిక చేకూర్పు పాలిసీ యొక్క లక్ష్యం చిన్న, సన్నకారు రైతులే. అది మొదలుకుని, దేశంలోని సన్న, చిన్నకారు రైతులను ఆర్థిక సేవల పరిధిలోనికి తీసుకురావడానికి అనేక ప్రయత్నాలు చేపట్టడం జరిగింది. వాటిలో ముఖ్యమైనవి –1969 లో బ్యాంకులను జాతీయం చెయ్యడం; 1975 లో నబార్డును (నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్మెంట్ ? ఎన్.ఎ.బి.ఎ.ఆర్.డి.) స్థాపించడం; 1975–76 లో గ్రామీణ బ్యాంకుల (రీజినల్ రూరల్ బ్యాంక్స్ – ఆర్.ఆర్.బి.)ను ఏర్పాటు చేయడం; మరియు 1992 లో ఎస్.హెచ్.జి. – బ్యాంకు లింకేజి ప్రోగ్రాం ను ప్రవేశపెట్టడం. ఈ సంస్థలు చిన్న, సన్నకారు రైతులకోసం అనేక సూక్ష్మ ఆర్థిక (మైక్రోఫైనాన్స్) పథకాలు ప్రవేశపెట్టారు. 1960 –67 లోని ఇంటెగ్రేటెడ్ అగ్రికల్చరల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం (ఐ.ఎ.డి.పి.) మొదలుకుని 2000 లోని ఎస్.జి.ఎస్.వై. వరకూ ఎన్నో పథకాలు అమలుచేయబడ్డాయి. ఈ సంస్థలు, ప్రత్యేకించి గ్రామీణ బ్యాంకులు, స్వయం సహాయక బృందాలు మరియు ఇతర పథకాలు సూక్ష్మ రుణాలు, సబ్సిడీలు, 'నో ఫ్రిల్ల్స్' అక్కౌంట్లు, కిసాన్ క్రెడిట్ కార్డ్లు వంటి సేవలు అందించాయి.

1999 తరువాత నుండి లాభాపేక్షతో పనిచేసే ఎన్.బి.ఎఫ్.ఐ. లు (నాన్–బ్యాంకింగ్ ఫైనాన్షియల్ సంస్థలు, అంటే బ్యాంకేతర ఆర్థిక సంస్థలు) ఊపందుకునే వరకూ "మైక్రో ఫైనాన్స్ ' అన్న మాట వాడుకలో లేదు. ఈ సంస్థలు పేద ప్రజలను మామూలు బ్యాంకింగ్ రంగంలో చేర్చుకోవడానికి కాక, మరింత సమర్థవంతమైన, అరువు తెచ్చుకున్న నూతన ఉదారవాద ప్రపంచీకరణ ఆర్థిక విధానంలో చేర్చుకోవడానికి ప్రయత్నించాయి. అయితే దాని పర్యవసానాలు తరువాత తెలిసాయి. ఈ నూతన ఉదారవాద మాదిరి యొక్క ముఖ్య లక్షణాలు: ప్రైవేటు మరియు వెంచర్ క్యాపిటలిస్ట్ ల పెట్టుబడి, వేగవంతమైన పెరుగుదల, అధిక లాభాలు, అధిక ఖర్చులు (వడ్డీ మరియు జీతాలు), ఐ.పి.ఓ.లు మరియు త్వరిత. లబ్ధిదారులు మూలధనాన్ని సక్రమంగా వాడుకునే

# ఎస్.ఎ.జి. అంటే ఏమిటి?

**ఎస్.ఎ.జి. ముఖ్య లక్షణాలు**

1. ఈ ప్రక్రియ 'వెల్త్ ర్యాంకింగ్' (సంపదను బట్టి వరుసక్రమం ఏర్పరచడం) వంటి పి.ఆర్.ఎ. పద్ధతులతో మొదలౌతుంది. ఈ పద్ధతిలో ఆ గ్రామంలోని పేద కుటుంబాలను గుర్తించడం జరుగుతుంది
2. అలా గుర్తించిన పేదవారికి, ఎస్.ఎ.జి. గురించి వివరించి వారు బృందాలుగా ఏర్పడడానికి ప్రోత్సహించడం జరుగుతుంది.
3. ఈ బృందం లోని సభ్యులను ఎవరికి వారే ఎంచుకుంటారు – ఈ బృందాల ఏర్పాటు ఒకరి పట్ల ఒకరికి ఉన్న ఆపేక్ష మీద ఆధారపడి ఉండడంవలన సభ్యుల మధ్య పరస్పర నమ్మకం, సహకారం ఉండడం కులమతాలు, వ్యాపకాలు ఒకటి కావడం కన్నా ముఖ్యం;
4. ఈ బృందాలకు సంస్థాగత సామర్థ్యాల పెంపుకై శిక్షణ ఇవ్వడం జరుగుతుంది– కనీసం 12 మాడ్యూళ్ళు;
5. శిక్షణతో బాటుగా సభ్యులు వారి సమావేశాలు, పొదుపు కార్యక్రమాలు కూడా మొదలుపెడతారు;
6. వారు వారి బృందానికి ఒక ఉమ్మడి నిధి కూడా ఏర్పాటు చేసుకుంటారు. వారు పొదుపు చేసుకున్న మొత్తం ఈ నిధిలో పోగుపడుతుంది. తరువాత బ్యాంకులిచ్చే రుణాలు కూడా ఈ నిధిలో వచ్చి చేరుతాయి. బృందానికి ఒక్కటే బ్యాంకు అక్కౌంట్ ఉంటుంది.
7. సభ్యులు ఉమ్మడి నిధి నుండి అప్పులు తీసుకోవడం మొదలుపెడతారు;
8. ఒక ఆరు నెలల తరువాత ఎస్.ఎ.జి. బ్యాంకు లింకేజీ కార్యక్రమం మొదలౌతుంది – బ్యాంకు వారు బృందానికి ఒక్క మొత్తంలో ఋణం ఇవ్వడం జరుగుతుంది. వ్యక్తిగతంగా ఎవరికి, ఎంత అప్పు ఇవ్వాలన్నది బృందాలే నిర్ణయించుకుంటాయి. ప్రతి వ్యక్తిగత రుణంపై బ్యాంకులు నిర్ణయం తీసుకునే జే.ఎల్.జి.ల పద్ధతికి ఇది భిన్నమైనది.

నైపుణ్యాల పెంపుపై మరియు విలువను కల్పించడంపైన ఏమాత్రం దృష్టిపెట్టకపోవడం వలన ఈ పద్ధతి దారిద్ర్య నిర్మూలనపై ప్రభావం అంతగా చూపలేదు.

దేశ ఆర్థిక రంగంలోకి చిన్న, సన్నకారు రైతులను చేర్చుకోవడానికి ప్రభుత్వం ఎన్ని ప్రయత్నాలు చేసినా ఆర్థిక సంస్థలు వ్యవసాయానికై అందిస్తున్న చిన్న రుణాల సంఖ్య నానాటికీ తగ్గిపోతోంది. పట్టణాలతో పోలిస్తే గ్రామీణ ప్రాంతాలలో పొదుపు మొత్తం తక్కువగా ఉంటుంది. అలాగే మాన్యుఫాక్చరింగ్ (వస్తువుల తయారీ) మరియు సేవా రంగాలతో పోలిస్తే అభివృద్ధిపరంగా వ్యవసాయ రంగం చాలా వెనుకబడి ఉంటుంది. గ్రామీణ ప్రాంతాలకు (అంటే వ్యవసాయానికి) క్రెడిట్ ఫ్లో (రుణాల పంపకం) పెంచడానికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోంది. కానీ ఫలితం కనిపించడంలేదు.

బహుశా గ్రామీణ ప్రాంతాలలో 'వ్యవసాయానికి' కాకుండా 'కుటుంబాలకు అప్పు' ఇవ్వడంపై దృష్టి పెట్టవలసిన సమయం వచ్చినట్లుంది. ఈ మార్పుకు కారణాలు – భూ కమతాల విస్తీర్ణం తగ్గిపోవడం, ఎక్కువ ఖరీదు పెట్టి విత్తనాలు, ఎరువులు వంటివి కొనడం వలన నష్టాలు కలిగే ఆస్కారం పెరగడం, భూసారం తగ్గిపోవడం, మార్కెట్లు ధరలు నిలకడగా లేకపోవడం. ఈ కారణాల వలన మెట్ట ప్రాంతాలలోని ప్రజలు జీవనోపాధికై అనేక ఇతర ఆదాయమార్గాలపై ఆధారపడుతున్నారు. దీనికై ఇప్పుడు వారు అనేక రకాల పనులు చేపడుతున్నారు. ఇందువలన వ్యవసాయానికై ఉద్దేశించిన మామూలు పథకాలు రుణాలు ఇవ్వని అనేక వ్యవసాయేతర పనులకు కూడా రుణాలు ఇవ్వవలసిన అవసరం ఏర్పడింది. ఆలాగే 'లాభసాటిగా' పరిగణింపబడే ప్రమాణమైన పరపతి ప్యాకేజీలు, ఆస్తి యూనిట్ల (ఉదా. 3 –5 ఆవులు, 20 పైగా గొర్రెలు) నిర్వహణ కొన్ని కుటుంబాలకు సాధ్యం కాకపోవచ్చు. అలాగే నిర్ణీత కాలంలో (ప్రతి నెలా/ప్రతి వారం) డబ్బును తిరిగి చెల్లించడం కూడా గ్రామీణ ప్రాంతాల వారికి వీలుపడదు. అంతేకాక అన్ని రకాల రుణాలకీ కూడా ఒకే విధమైన వడ్డీ రెట్లు ఉండడం కూడా ఇబ్బంది కలిగిస్తుంది.

ఎం.ఎస్.ఎస్.ఓ. వంటి సర్వేల ప్రకారం దేశ జనాభాలో 60 – 70 % మంది రైతులే. ఈ సర్వేల ఆధారంగా ప్రభుత్వం రుణాల మంజూరును వ్యవసాయ రంగానికి పరిమితం చేసింది. రైతుగా పరిగణించడానికి అడిగే ప్రశ్న: "ఏడాదిలో 30 రోజులకు పైగా వ్యవసాయం చేశారా?" అని. ఈ ప్రశ్నకు సమాధానం "అవును" అయితే ఆ వ్యక్తి "రైతు"గా నమోదు చెయ్యబడతాడు. కానీ సంవత్సరంలో మిగిలిన రోజులన్నీ అతడు వేరే పనులపై ఆధారపడతాడు. అంతేకాక అతని కుటుంబంలోని వ్యక్తులు కూడా వ్యవసాయానికి సంబంధించినవి కాక వేరే పనులు చేసుకుంటూ ఉండచ్చు. అందుకని ఈ పద్ధతి మారాలి. రుణాలు గ్రామాలలో నివసించే కుటుంబాలకు ఇవ్వాలి కానీ, కేవలం వ్యవసాయానికి మాత్రమే కాదు.

## ఎస్.ఎ.జి.లు – అన్నింటికన్నా సముచితమైన సంస్థలు

నిరుపేద కుటుంబాలు జీవనోపాధి ఏర్పరుచుకోవడానికి, వారికి అవసరమైన స్వేచ్ఛ, వనరులు, నైపుణ్యాలు అందించడానికి సెల్ఫ్ హెల్ప్ ఎఫినిటీ గ్రూప్స్ (ఎస్.ఎ.జి.ఎస్) సరైనవని మా భావన. ఒక కుటుంబ పోషణకు అవసరమైన వివిధ జీవనోపాధి పనులకు పెట్టుబడి పెట్టే స్వేచ్ఛను ఎస్.ఎ.జి.లు కల్పిస్తాయి. ఈ సంస్థలు ఆ యా కుటుంబాల ఆదాయానికి తగ్గట్టుగా అప్పు మొత్తాన్ని, వడ్డీ రేట్లను సవరిస్తాయి. కాబట్టి బ్యాంకులు/ఎం.ఎఫ్.ఐ. లకు

# పట్టిక 1: ఉదాహరణగా చిక్కజాజూర్, హెూళల్కె రె తాలూకా, చిత్రదుర్గ జిల్లా, కర్ణాటక కు చెందిన సెల్ఫ్ ఎఫినిటీ గ్రూప్ లోని ఇద్దరు సభ్యుల లావాదేవీల వివరాలు

| (1) కౌసర్ బాను | | | (2) నాగరత్తమ్మ | | |
|---|---|---|---|---|---|
| 1996 | 1,000 | వ్యాపారం | 1997 | 2,000 | విద్య |
| 1996 | 3,000 | వ్యాపారం | 1997 | 500 | విద్య |
| 1997 | 5,000 | వ్యాపారం | 1997 | 2,000 | విద్య |
| 1997 | 500 | విద్య | 1998 | 4,000 | ఇంటికి ఎల్.పి.జి. గ్యాసు కొనడానికి |
| 1997 | 5,000 | వైద్యం ఖర్చులు | 1998 | 5,000 | విద్య |
| 1997 | 300 | వైద్యం ఖర్చులు | 1998 | 5,000 | వాహనం అప్పు చెల్లింపు |
| 1998 | 4,000 | వ్యాపారం | 1999 | 7,100 | ఇంటి మరమ్మత్తులకి |
| 1998 | 5,000 | వ్యాపారం | 1999 | 8,000 | వాహనం అప్పు చెల్లింపు |
| 1998 | 5,000 | వ్యాపారం | 2000 | 8,000 | వాహనం అప్పు చెల్లింపు |
| 1999 | 5,000 | వ్యాపారం | 2000 | 15,000 | వాహనం అప్పు చెల్లింపు |
| 1999 | 12,000 | వ్యాపారం | 2000 | 325 | ఎస్.హెచ్.జి. యూనిఫారం కొనడానికి |
| 2000 | 25,000 | ఇల్లు తాకట్టు నుండి విడిపించుకోవడానికి | 2001 | 18,000 | వ్యాపారం |
| 2000 | 325 | ఎస్.హెచ్.జి. యూనిఫారం కొనడానికి | 2002 | 30,000 | వాహనం మరమ్మత్తులు |
| 2001 | 2,000 | విద్య | 2003 | 28,000 | వాహనం అప్పు చెల్లింపు |
| 2002 | 40,000 | ఇల్లు కొనడానికి | 2003 | 8,325 | కుట్టుమిషను కొనడానికి (ఎస్.జి.ఎస్.వై.) |
| 2003 | 325 | ఇంటి ఖర్చులకి | 2004 | 2,300 | ఇంటికి ఎల్.పి.జి. గ్యాసు కొనడానికి |
| 2003 | 8325 | కుట్టుమిషను కొనడానికి (ఎస్.జి.ఎస్.వై.) | 2005 | 40,000 | వాహనం మరమ్మత్తులు |
| 2003 | 50,000 | పొలం కొనడానికి | 2005 | 1,000 | నగలు కొనడానికి అప్పు |
| 2004 | 2300 | ఇంటికి ఎల్.పి.జి. గ్యాసు కొనడానికి | 2006 | 2,000 | నగలు కొనడానికి అప్పు |
| 2005 | 58,000 | పొలాన్ని తాకట్టు నుండి విడిపించుకోవడానికి | 2007 | 62,000 | టెంపో కొనుగోలు మరియు బంగారం |
| 2005 | 6,000 | ఇంటి మరమ్మత్తులకి | 2008 | 22,820 | టెంపో మరమ్మత్తులు మరియు భీమా |
| 2005 | 1,000 | నగలు కొనడానికి అప్పు | 2009 | 11,000 | టెంపో మరమ్మత్తులు |
| 2006 | 2,000 | నగలు కొనడానికి అప్పు | 2010 | 40,500 | ఇంటి మరమ్మత్తులు మరియు బంగారం |
| 2007 | 2,000 | బంగారం | | | |
| 2008 | 53,820 | సైకిల్ షాపు వ్యాపారం మరియు బంగారం | | | |
| 2009 | – | – | | | |
| 2010 | 500 | బంగారం | | | |
| మొత్తం | 4,59,390 | | మొత్తం | 3,22,870 | |

లాగ డబ్బును నిర్ణీత కాలానికే చెల్లించాలన్న కట్టుబాటు లేదు. నగదు రాబడి అస్తవ్యస్తంగా ఉన్న వీరికి ఈ వెసులుబాటు ఎంతో సహాయపడుతుంది.

మైరాడా లోని సెల్ఫ్ హెల్ప్ ఎఫినిటీ గ్రూప్ లోని ఇద్దరు సభ్యుల జీవనోపాధి వ్యూహాల తీరును గమనించినట్లయితే ఈ జీవనోపాధి వ్యూహాలలో ఉన్న వైవిధ్యం తెలుస్తుంది. (చూ. పట్టిక 1)

కౌసర్ బాను గారి కుటుంబానికి ఆధారం వ్యాపారం. ఎస్.ఎ.జి. ఏర్పాటుకి ముందు వారి వ్యాపారానికి పెట్టుబడికోసం వారు వారి భూమిని తాకట్టు పెట్టారు. ఆ తర్వాత వారు వ్యాపార నిమిత్తం ఎస్.ఎ.జి. నుండి అనేక రుణాలు తీసుకున్నారు. క్రమంగా వారి వ్యాపారం ద్వారా వారి ఆదాయం పెరిగాక, తనఖా పెట్టిన భూమిని విడిపించుకున్నారు. కొంత భూమి కొని, బావి కూడా తవ్వించారు. వారి ఆదాయ మార్గాలు పెరిగాయి: 1) వ్యాపారం 2) సైకిలు షాపు 3) వ్యవసాయం. దీర్ఘకాలంలో ఆదాయమార్గమైన విద్యమీద కూడా వారు ఖర్చుపెట్టారు. వారు ఇంటి ఖర్చుల కోసం కొద్ది మొత్తంలో మాత్రమే అప్పు తీసుకున్నారు. చివరగా వారు బంగారం, నగల కొనుగోలుకు అప్పు తీసుకున్నారు. దీనిబట్టి వారికి తాము అప్పు తీర్చగలమన్నవిశ్వాసం పెరిగినట్లు తెలుస్తుంది. వారు పెట్టిన మొత్తం పెట్టుబడి రూ.4.5 లక్షలు.

నాగరత్తమ్మగారి విషయంలో వారికి మెట్ట భూములున్నా, వారు వ్యవసాయంపై పెట్టుబడి పెట్టాలనుకోలేదు. దానికి బదులుగా వారు ఒక సెకండ్ హాండ్ టెంపో బండిని కొనడానికి ఇష్టపడ్డారు. ఈ బండి నడపడానికయ్యే పెట్టుబడిని ఎస్.ఎ.జి. అందచేసింది.

దీనితోబాటుగా వారు విద్యకు కూడా ప్రాముఖ్యతనిచ్చారు. ఆమె కూడా బంగారం కొనుగోలు చేసింది. వారు వారి జీవనోపాధికై పెట్టిన మొత్తం పెట్టుబడి రూ.3.2 లక్షలు.

ఏ కార్యక్రమాల మీద పెట్టుబడి పెట్టాలి, ఎంత డబ్బు, ఎప్పుడు పెట్టాలన్న నిర్ణయాలు ఆయా కుటుంబాలవారే తీసుకునే వెసులుబాటు ఎస్.ఎ.జి. పద్ధతిలోనే ఉంటుంది. ఈ అంశాలు ఒక స్టాండర్డు ప్యాకేజీగా లబ్ధిదారులపై మోపబడవు.

కాబట్టి ఎస్.ఎ.జి.లు వినియోగానికి మాత్రమే రుణాలిస్తాయన్నది వాస్తవం కాదు. అంతేకాక, సగటు ఋణం విలువ రూ. 4000 అన్నది కూడా సరైన అంచనా కాదు. ఎస్.ఎ.జి. సభ్యులు వారి వారి అవసరాలను బట్టి, అనేకమైన కారణాలకు వివిధ మొత్తాలలో రుణాలు తీసుకుంటారు. మొత్తం రుణాన్ని మాత్రమే పరిగణనలోనికి తీసుకోవాలి. ఐ.ఆర్.డీ.పి. మరియు ఎస్.జి.ఎస్.వై. వంటి పథకాలు ఒకటి రెండు రుణాలు దాదాపు రూ. 50,000 వరకూ అందచేస్తారు. కాని ఇది సరిపోదు. పరపతి సంస్థలు ఋణం మంజూరు చెయ్యాలంటే, వారు మొదట ఆ వ్యాపారాన్ని "లాభసాటి" వ్యాపారంగా గుర్తించాలి. 3 – 5 ఆవులు లేదా 20 ఆడ మేకలు, ఒక మగ మేక "లాభసాటిగా" ఉండే యూనిట్లుగా పరపతి సంస్థలు గుర్తించినా, పశువైద్య సేవలు, పశుగ్రాసం, నీరు వంటి ఇతర వనరులు అందుబాటులో లేనందువలన రైతులకు ఈ పనులు చేపట్టడం కుదరదు.

సంఘటిత సంప్రదింపుల ద్వారా ఎస్.ఎ.జి. ఈ సమస్యను కూడా అధిగమిస్తుంది; ఎస్.ఎ.జి.లు మరియు వాటి సమాఖ్యలు అన్యాయమైన అధికార పరిస్థితులను మార్చగలిగాయి. ఈ సేవకు ఏ సబ్సిడీ జోడింపబడలేదు; అయితే తీసుకున్న ఋణం సద్వినియోగమవ్వడానికి అవసరమైన అన్ని అనుబంధ సేవలూ అందుబాటులో ఉండి, ఆదాయం వచ్చే అవకాశం ఉంది అని అనుకున్నప్పుడే ఈ కుటుంబాలు రుణాలు తీసుకున్నాయి.

ఎస్.ఎ.జి.లు సముచితమైనవనడానికి ఇంకొక కారణం కూడా ఉంది. పరపతికి, ఆస్థికి సంబంధించి ఈ సంస్థలకు ప్రామాణికమైన ప్యాకేజీల వంటివి ఉండవు. ఇది ఉదాహరించిన రెండు కుటుంబాల పరపతి వివరాలను గమనిస్తే తెలుస్తుంది. వేరు వేరు ప్రయోజనాలకై, వేరు వేరు మొత్తాలలో రుణాలు తీసుకోవడం జరుగుతుంది.

మూడవ కారణం ఏమిటంటే, అనుకోని సమస్యలు ఎదురైనప్పుడు, ఎస్.ఎ.జి.లలోని సభ్యులు వారు చెల్లించవలసిన మొత్తాన్ని కాస్త అటూ ఇటూగా ఇవ్వచ్చు. అయినప్పటికీ ఎస్.ఎ.జి. బ్యాంకు/ఎం.ఎఫ్.ఐ.లకి చెల్లించవలసిన మొత్తాన్ని సకాలంలోనే చెల్లించగలదు. ఎందువలన అంటే (1) ఇతర సభ్యుల నుండి వచ్చే డబ్బు (2) పొదుపు చేసిన మొత్తం మరియు బృందం యొక్క ఉమ్మడి నిధిపై వచ్చే వడ్డీ. దీనివలన బృందం యొక్క ఉమ్మడి నిధి ఏమైనా తగ్గిపోయిందా అంటే లేదనే చెప్పాలి. ఎందుకంటే అలా జరిగిన దాఖలాలు లేవు. మొత్తం ఉమ్మడి నిధి సంవత్సరం సంవత్సరానికీ పెరుగుతూనే ఉంది.

పెద్ద పెద్ద సహకార సంఘాలు విడిపోయి, 1984 –85 లో మొదటిసారి మైరాడాలో ఎస్.ఎ.జి.లు ఏర్పడినప్పుడు వడ్డీ రేట్లు ఒక్కొక్క రకం రుణానికి ఒక్కొక్క విధంగా ఉండేవి. ఆరోగ్యానికీ, వ్యవసాయానికీ తీసుకున్న రుణాలపై వడ్డీ రేట్లు అతి తక్కువగా ఉండేవి (2 % – 5 %). వ్యాపారానికై తీసుకునే రుణాలపై వడ్డీ రేటు అధికంగా ఉండేది (15 % నుండి 25 %). ఇది షరియా లేదా ఇస్లామిక్ బ్యాంకింగ్ పద్ధతిని పోలి ఉంది. ఈ పద్ధతిలో పెట్టుబడిదారుకు లాభంలో వాటా రూపేణా ఆదాయం వస్తుంది. అయితే దురదృష్టవశాత్తూ కంప్యూటర్ సాఫ్ట్వేర్ లో ప్రామాణికతను పాటించవలసిరావడంతో ఈ పద్ధతి మార్చుకోవలసి వచ్చింది.

**Aloysius Prakash Fernandez**
Former Director,
Myrada

E-mail: fernandez@myrada.org

ఆంగ్ల మూలం: లీసా ఇండియా సంపుటి 12, సంచిక 2 జూన్ 2010

■ ఎస్.టి.ఎస్. రెడ్డి, ఎన్ వి హిరెమఠ్, రాజా మొహమ్మద్ మరియు అశోక్ ఆలుర్



# సాంప్రదాయ సామాజిక కట్టుబాట్ల నుండి నేర్చుకోవడం

■ చర్చలలో పాల్గొంటున్న గ్రామస్థులు

**అన్ని కుటుంబాలవారి భూమికీ నీరు సమానంగా అందేటట్లు చూసే నిర్వహణా పద్ధతికి, ముదియనూర్ చెరువు సాంప్రదాయ నిర్వహణ ఒక మంచి ఉదాహరణ. ఈ రకమైన నిర్వహణా పద్ధతి సంఘంలోని వివిధ పాత్రలకు గౌరవం పెంచి, వివిధ వర్గాలవారి మధ్య తలెత్తే ఘర్షణలు సాధ్యమైనంత సామరస్యంగా పరిష్కరిస్తుంది. ఈ సాంప్రదాయ పద్ధతులు ప్రజల సాగునీటి అవసరాలు తీర్చడమే కాక, భూగర్భ జలాలను కూడా కాపాడేవి. ఇప్పుడు మన చెరువుల నిర్వహణ మరింత సమర్థవంతంగాను, సుస్థిరంగాను ఉండాలంటే మనం ఆ సాంప్రదాయ వ్యవస్థలను ఆదర్శంగా తీసుకోవాలి.**

దక్షిణ భారత దేశంలోని చెరువులలో భూగర్భ జలాలు ఊరి కమాండ్ ప్రాంతంలోని ప్రజలకు సురక్షితమైన త్రాగునీటిని అందిస్తాయి. అయితే రాష్ట్ర ప్రభుత్వాలు భారీ నీటి పారుదల ప్రాజెక్టులపై దృష్టిపెట్టడం, బావుల వినియోగం, నీరు తోడడానికి ఆధునిక పద్ధతులు అందుబాటులోకి రావడం, చెరువుల నిర్వహణ చిన్న తరహా నీటిపారుదల శాఖకు బదిలీ కావడం, చెరువుల నిర్వహణకు అనాదిగా ప్రజలు ఏర్పరచుకున్న సామాజిక వ్యవస్థలు మరుగునపడిపోవడం, చెరువులనుండి నీరు వదిలిపెట్టే పనిని ప్రజలనుండి దూరం చేసి, ఆ హక్కును సంబంధిత శాఖలకు బదిలీచెయ్యడం వంటి అనేక కారణాల వలన ఇటీవలి కాలంలో చెరువుల ప్రాధాన్యత తగ్గిపోయింది.

పైన పేర్కొన్న కారణాలన్నీ ఉన్నప్పటికీ ముళబాగల్ తాలూకాలోని ముదియనూర్ చెరువు వంటి కొన్ని చెరువులను మాత్రం ఇప్పటికీ ప్రజలే సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు. కర్ణాటకలోని కోలార్ జిల్లాకు చెందిన ముళబాగల్ తాలూకాలోని ఏడు గ్రామాలకు నీరు అందించే గొలుసు చెరువులలో ముదియనూర్ ఒకటి. ఏడెనిమిది గ్రామాలకు నీటిని అందించే ముదియనూర్ చెరువు యొక్క క్యాచ్మెంట్ విస్తీర్ణం 993 హెక్టార్లు.

## నీటి పారుదల వ్యవస్థ

పడిన ప్రతి వర్షపు నీటి చుక్కా చెరువులోకి చేరే విధంగా ముదియనూర్ కమాండ్ ఏరియాను తీర్చడం జరిగింది. సమర్థవంతంగా నీరు సరఫరా చెయ్యడానికి, అదనపు నీరు వెళ్ళిపోవడానికి అనేక నీటి కాలువలు ఏర్పాటు చేయడమైనది. చెరువుకు ఇరు పైపులా అమర్చిన తూముల ద్వారా నీటిని విడుదల చేస్తారు. తూముల నుండి మొదలైన కాలువ కమాండ్ ఏరియా అంతటికీ ప్రవహిస్తుంది. దీనిసే 'రాజ కాలువ' అంటారు. ఈ కాలువ నుండి పక్కలకి, ముందుకి కూడా కాలువలు తీయబడతాయి. అటూ ఇటూ ఉన్న పోలాలలోని అదనపు నీరు కమాండ్ ఏరియా చివరన చేరుకునేలా ఏర్పాటు చేయబడుతుంది.

కాలువకు ఎడమపైపు ఉన్న భూములను 'వనము గద్దె' (తోట) అంటారు. ఈ భూమి కమాండ్ ఏరియాలోని తక్కిన భూములకన్నా ఎత్తులో ఉంటుంది. ఈ భూముల్లోని అదనపు నీరు పల్లానికి చేరుకొని మరికొన్ని భూములకు నీటిని అందచేస్తుంది. ఇదే కాక చెరువులోంచి పొర్లిపోయిన నీరు, పోలాలోని సీపేజి (పక్కకి పారిన నీరు) నీరు సేకరించడానికి మూడు చోట్ల 'ఒడ్డు' అనబడే చిన్న గట్లు నిర్మిస్తారు. ఒక్కో ఒడ్డులో చేరిన నీటిని మళ్ళీ పొలాలకు సాగునీరుగా వినియోగిస్తారు. కమాండ్ ఏరియా చుట్టూ ఉన్న మెట్ట ప్రాంతాలలోని అదనపు నీరు, చుట్టుపక్కల ఉన్న చిన్న కొలనుల్లోని నీరు కూడా ఒడ్డు వద్దకు చేరుకుంటుంది. ఈ నీరు కమాండ్ ఏరియా చివరన ఉన్న భూములకు నీరు అందించడానికి వినియోగింపబడుతుంది.

ఇలా ఒక పద్ధతి ప్రకారం ఏర్పరచిన కాలువల జాలంతో బాటు పంటల సాగు కూడా సమర్థవంతంగా ఒక పద్ధతి ప్రకారం చేయడం జరుగుతుంది. ఈ చెరువు తక్కువ వర్షపాత ప్రాంతంలో ఉండడంవలన వర్షాకాలంలో వాన నీరు చెరువులో పూర్తి స్థాయిలో నిండడానికి ఒక 'కాచ్ క్రాప్' పంట వేయబడుతుంది. ఈ పంటకు సాగు నీరు పాక్షికంగానే అందించడం జరుగుతుంది. అదీ పంట చివరి దశలలో, కేవలం ఒకటిన్నర నెలలపాటు మాత్రమే సాగు నీరు అందుతుంది. ఈ పంట తరువాత వరి వేయడం జరుగుతుంది. చెరువు పూర్తిగా నిండిన సంవత్సరాలలోనే వేసవికాలంలో వరి వేస్తారు.

## అధికారపూర్వకమైనది కాకున్నా గుర్తింపు పొందినది

ముదియనూర్ చెరువు 828 ఎ.డి.లో నిర్మించబడింది. బ్రిటిషు వారి కాలంలో ఈ చెరువు, బ్రిటిష్ ప్రభుత్వం పన్నుల వసూలు కోసం, గ్రామ పాలన కోసం నియమించిన జోడిదార్ల కింద ఉండేది. అప్పట్లో 56 కుటుంబాలవారికి ఈ జోడిదార్ వ్యవస్థ హక్కులు ఉండేవి. ఆ కుటుంబాలలోని పెద్ద, ఆ గ్రామానికి పెద్దగా, 'పటేల్'గా వ్యవహరించేవారు. చెరువు అధికారం పూర్తిగా జోడిదార్లదే కావడంతో ఆ కమాండ్ ఏరియా మొత్తం వారి ఆధీనంలో ఉండేది. చుట్టుపక్కల గ్రామాల వారికి భూములను కౌలుకు ఇచ్చేవారు. 1957 లో జోడిదార్ వ్యవస్థ, 1976 లో ఇనామతి వ్యవస్థ ఎత్తివేసి, 1970 ల్లో భూసవరణలు అమలులోకి వచ్చాక జోడిదార్లు కమాండ్ ఏరియాలోని భూములను ముదియనూర్ గ్రామంలోని రైతులకు, మరియు ఆ చుట్టుపక్క గ్రామాలలోని రైతులకు అమ్మడం మొదలుపెట్టారు. ఇప్పటికీ కమాండు ప్రాంతంలోని భూమి కౌలు కిందే ఉంది.

సమర్ధవంతమైన నీటి వినియోగం కోసం ముదియనూర్ రైతులు ఒక అనియత వ్యవస్థ యొక్క నిర్ణయాలను గౌరవిస్తారు. బ్రిటిషువారి కాలం నాటి ఈ వ్యవస్థలో ఏడు గ్రామాలకి చెందిన పెద్దలూ ఉంటారు. చెరువుకి, నీటి నిర్వహణకు సంబంధించిన నిర్ణయాలన్నీ వీరే తీసుకుంటారు.

ఈ పెద్దల సంఘం రెండు స్థాయిలలో ఉంటుంది. మొదటి స్థాయిలో ఒక్కో గ్రామంలో, ఒక్కొక్క కులానికి చెందిన ప్రతినిధి ఉంటారు. ఒక్కో గ్రామం నుండీ ఒక్కో కులం నుండీ ప్రతినిధులను ఎన్నుకోవడంతో ఈ కౌన్సిల్ (పెద్దల సంఘం) ఏర్పాటు మొదలౌతుంది. సాధారణంగా ఈ ప్రతినిధులు ఎక్కువ జనాభా కల వర్గాల నుండీ, ఎక్కువ విస్తీర్ణంలో సాగు భూమిగల వర్గాల నుండీ ఎంచుకోబడతారు.

ఆనవాయితీగా, పెద్దల సంఘానికి ముదియనూర్ కు చెందిన జోడిదారే అధిపతిగా ఉంటారు. సాధారణంగా గుడికి ఏర్పాటు చేసిన సంఘ అధ్యక్షునిగా వ్యవహరించే పటేలే ఈ సంఘానికి కూడా పెద్దగా వ్యవహరిస్తారు. 1976 లో పటేల్ పదవి ఎత్తివేసినప్పటికీ ఆఖరి పటేల్ కొడుకు ఈ సంఘ పెద్దగా ఉంటాడు. సమర్ధుడైన మరో వ్యక్తి ఉన్నప్పటికీ ఈ వారసత్వాన్ని ఎవరూ ప్రశ్నించరు. ఈ వ్యక్తిని సమావేశాలకు అధికారికంగా పిలువకపోయినా, గుడికి, చెరువుకి సంబంధించిన వివిధ విషయాలలో అతనిని సంప్రదిస్తారు.

ఇంక గ్రామ స్థాయిలో పనిచేసేవారి విషయానికి వస్తే, వారికి పెద్దగా ప్రతి సంవత్సరం షెడ్యూలు కులాల కుటుంబాల వారే, వారిలో వారు అనుకుని సంవత్సరానికి ఒకరుగా మారుతూ ఉంటారు. గ్రామ స్థాయిలో పనిచేసేవారిలో తూటి (గ్రామ కావలి), నీరుగంటి (నీరు వదిలి పెట్టి, సందేశాలను అంద చేసేవాడు) మరియు తల్వారా (గ్రామ పెద్దకు వ్యక్తిగత సేవకుడు) ముఖ్యులు. ముదియనూర్ లో షెడ్యూలు కులాల కుటుంబాలు నాలుగు ఉన్నాయి. ప్రతి సంవత్సరం ఒక్కో కుటుంబం ఒక్కో పాత్ర పోషిస్తుంది. కేవలం ఈ నాలుగు కుటుంబాలవారికే ముదియనూర్ చెరువుకి నీరుగంటి అయ్యే ఇనాము భూములను పొందే అధికారం ఉంటుంది. (నీరుగంటిగా పనిచెయ్యడానికీ, ఇనాము భూములు పొందడానికి సంబంధం లేదు). వేరే ఏ ఇతర గ్రామాలకు చెందిన ఏ కుటుంబానికీ నీరుగంటి అయ్యే హక్కు లేదు.

ఎక్కువ నిర్ణయాలు సాగు నీటి విడుదలకు, సమర్ధవంతంగా నీటిని సరఫరా చెయ్యడానికవసరమైన కాలువలు వంటి వాటి మరమ్మత్తులకు, అన్నింటికన్నా ముఖ్యంగా ఘర్షణల సర్దుబాటుకు సంబంధించినవై ఉంటాయి. సాధారణంగా నీటికి సంబంధించిన నిర్ణయాలు, చెరువులు, కాలవలు వంటి అవస్థాపన నిర్మాణాలకు సంబంధించిన నిర్ణయాలు ఆనవాయితీ ప్రకారమే జరుగుతూ ఉంటాయి. ఇవి ఎప్పుడు మొదలయ్యాయో ఎవరికీ తెలియదు కానీ, చెరువుకు సంబంధించిన ప్రతి ఒక్కరికీ వీటి గురించి తెలిసిఉండి, వాటిని పాటిస్తూ ఉంటారు. ఈ ఆనవాయితీని తప్పడం సాధారణంగా జరుగదు.

> కోతలు అయిపోయాక, అర ఎకరానికి తూటికి ఆరు కట్టల వరి, నీరుగంటికి 12 కట్టలు మరియు తల్వారా కి 3 కట్టలు వస్తాయి. పంటలు బాగా పండినప్పుడు నీరుగంటికి 25 –35 సంచుల (ఒక్కో సంచి 60 కిలోలు) వరకూ చేతికి వస్తుంది. తక్కిన ఇద్దరికీ అందులో సగం, మరియు నాలుగో వంతు వస్తాయి. అంతేకాక, నాలుగు కుటుంబాలకు చెందిన తూటికి, నీరుగంటికి, తల్వారాకి 16 ఎకరాల మెట్టభూమి, 5 ఎకరాల మాగాణి ఇవ్వడం జరిగింది.

## నీటి యాజమాన్యం

ప్రతి సీజనులో నీరు వదలడం, మరియు అటు తర్వాత విషయాలలో పెద్దల సంఘం ఆనవాయితీని పాటిస్తూనే ఉంటుంది. ఆ ప్రకారం ఏ రైతూ కూడా చెరువులో నీరు ఎంత ఉన్నా, నారు పొయ్యడానికీ, దమ్ముచెయ్యడానికీ చెరువు నీరు తీసుకోరాదు. 'మగ్గె' (వేసవిలో పడే తోలి వర్షాలు) మొదలయ్యే వరకూ సాగు నీరు విడుదల చెయ్యకూడదు. ఈ సమయానికి వేసిన పంటలు పెన్నులు తొడగడం మొదలుపెడతాయి. ఈ సమయంలో ఇచ్చిన సాగు నీరు వలన దిగుబడి బాగా పెరుగుతుంది.

డిసెంబరు నెల మొదటి వారం మరియు చివరి వారం పెద్దల సంఘం జరిపిన సంప్రదింపు సమావేశం తరువాత నీరు విడుదల చేయడం జరుగుతుంది. ఈ సమావేశంలో సంఘం పెద్దలు, నీరుగంటి మరియు ఇతర రైతుల సహాయంతో చెరువులో చేరిన నీరు పంటలకు సరిపోతుందో లేదో లెక్కకడతారు. ఇందుకు గాను వారు అనాదిగా పాటిస్తున్న కొన్ని సూచకాలు ఉన్నాయి. చెరువులోని నీటి మట్టాన్ని కొలవడానికి చెరువులో తూముకి దగ్గరగా ఒక రాతి స్థంభం ఉంటుంది. ఈ స్థంభం మీద అత్యధిక నీటి మట్టం స్థాయి గుర్తించబడి ఉంటుంది. ఇదే కాక వేరే సూచకాలు కూడా ఉంటాయి. తూముల మీద అడ్డంగా పేర్చిన పలకల వరకు నీరు నిండితే వరి పంటకు సరిపడా నీరు చేరినట్లు తెలుస్తుంది. మామూలుగా ఉండే నీరు కన్నా చాలా తక్కువగా ఉంటే ఏ పంటా వేయరు. సాగునీరు విడుదల చేయడం కూడా జరుగదు.

నీరు పూర్తి స్థాయికి కొంత తక్కువగా నిండినప్పుడు నీరుగంటి సలహా తీసుకోవడం జరుగుతుంది. చెరువులోని నీరు పంట పండించడానికి సరిపోతుందని నీరుగంటి చెబితే, సంఘం సాగునీరు విడుదల చేయడానికి అనుమతి ఇస్తుంది. అంతేకాక నీరు ఎప్పుడెప్పుడు విడుదల చెయ్యాలన్నది కూడా నిర్ణయమౌతుంది. సాధారణంగా ఏ రోజున నీరు వదలాలన్నది సంఘం పెద్దలకు నీరుగంటే చెబుతాడు. నీరు విడుదల చేసేముందు మరమ్మత్తులు చెయ్యడం, కాలువలు సిద్ధం చెయ్యడం

వంటి పనులు చెయ్యవలసింది నీరుగంటే కాబట్టి ఈ విషయంలో నీరుగంటి సలహా తీసుకోవడం తప్పనిసరి.

## నీటిని సమర్ధవంతంగా వినియోగించుకోవడం

రైతులు ఖరీఫ్ సీజనుకి సరిపడే సాంప్రదాయ వరి రకాలే ఎక్కువగా వేస్తారు. జూన్ మాసంలో తొలకరి వర్షాలు పడగానే రైతులు విత్తనాలు చల్లుతారు. ఆ ప్రాంతపు నేలల్లో బంకమన్ను శాతం అధికంగా ఉండడంవలన అక్కడి నేల నీటిని బాగా నిలుపుకుంటుంది. కాబట్టి జులై మాసం చివరలో కలుపు తీయడం మొదలుపెట్టేవరకూ చెరువు తూము తెరువరు. ఇలా చేయడం వలన చెరువు నీరు 30 శాతం వరకూ ఆదా అవుతుంది. ఇదివరకు రోజుల్లో (అంటే దాదాపు 15 సంవత్సరాల ముందు) జూన్ లోపే చెరువు నిండిపోయినా, లేదా కావలసిన స్థాయికి నీరు చేరుకున్నా రైతులు వరినారు ఊడ్చేవారు. కానీ కొన్ని సంవత్సరాలకి జూన్ మాసంలో చెరువు నిండినా ఆ తర్వాత రైతులు నీటి ఎద్దడి ఎదుర్కొన్నారు. అందువలన వారు వరి నేరుగా విత్తే విధానానికి మారిపోయారు. అకస్మాతుగా వర్షాలు పడినప్పుడు నేలలు నీటితో నిండిపోవడం వలన ఈ ప్రాంతంలో ఖరీఫ్ సీజనులో వరి కాక ఇతర పంటలు పండించడం కష్టం.

వేసవిలో ఫలానా పంట పండించాలన్న నియమం లేదు. రైతులు వారికి ఇష్టం వచ్చిన పంటలను వారు పండించుకోవచ్చు. అయితే తక్కువ కాలంలో కోతకు వచ్చే పంటలకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది. ఇందువలన పంట చివరి దశలో నీటి ఎద్దడి వచ్చే ఆస్కారం తగ్గుతుంది. పంటకాలం సీజను నిడివికన్నా దీర్ఘంగా ఉంటే పశువులు పంటను మేసే ప్రమాదం ఉంది.

ఈ మధ్య కాలంలో, డిసెంబరు నెలలో చెరువు నిండి ఉన్నా కూడా రబీ సీజనులో వరి పండించడానికి నీరు సరిపోవడం లేదు. దీనితో రైతులకు పరిస్థితి అర్ధమయ్యింది. గత సంవత్సరం నుండి పెద్దల సంఘం కమాండ్ ఏరియాలో కొంత ప్రాంతానికి మాత్రమే, అంటే 240 ఎకరాలలో 80 ఎకరాలు మాత్రమే నీటిని పారించాలని నిర్ణయించింది. కమాండ్ ఏరియాను 80 ఎకరాలు కల మూడు భాగాలుగా అనుకొని మొదటి సంవత్సరం రబీ సీజనులో మొదటి భాగానికి, తర్వాత సంవత్సరం రబీ సీజనులో రెండవ భాగానికీ, ఆ తర్వాత సంవత్సరం మూడవ భాగానికి నీరు పారించాలని నిర్ణయించారు. కమాండ్ ఏరియాలోని రైతులందరూ దీనికి అంగీకరించారు.

## నిర్మాణాల మరమ్మత్తులు

కమాండ్ ఏరియాకు నీరు పారించే నిర్మాణ వ్యవస్థ పెద్దల సంఘానికి చెందిన ఆస్థిగా పరిగణింపబడడంతో, దాని నిర్వహణా బాధ్యత కూడా వారిదే. తక్కిన నిర్మాణాలు, అంటే క్యాచ్మెంట్ లోని తూములు, గట్లువంటి వాటి నిర్వహణ పెద్దల సంఘం యొక్క బాధ్యత కాదు. అందువలన ఈ నిర్మాణాల మరమ్మత్తులు, నిర్వహణ విషయంలో సంఘం పెద్దలు నీరుగంటి యొక్క అభిప్రాయం తీసుకుంటారు. అతని సూచనలను బట్టి చెరువు మరమ్మత్తులను చేపట్టవలసిందిగా పెద్దల సంఘం రైతులను కోరుతుంది.

తూములకు, నీటి కాలవలకు మరమ్మత్తులు అవసరమవుతాయి. తూములు రాతి స్తంభాలతో నిర్మిస్తారు కాబట్టి వాటికి పెద్దగా మరమ్మత్తులు ఉండవు. కానీ ప్రతి వర్షపు చుక్కా చెరువులోకి చేరుకోవాలంటే వాటి చుట్టూ పేరుకున్న మట్టిని తొలగించవలసి

▪ **నీరుగంటితో చర్చలు జరుపుతున్న గ్రామస్థులు**



ఉంటుంది. సాధారణంగా ఈ పని ఆ సంబంధిత నీరుగంటే చేపడతాడు. చెరువులో చేరుకున్న నీటిని మళ్ళించడానికి కాలువలు తవ్వవలసివచ్చినప్పుడు, ఆ కాలువల నుండి నీరు పొందే రైతులను ఆ కాలువ తవ్వకానికి రప్పిస్తారు.

పెద్ద కాలువను, పిల్ల కాలువను రైతులు క్రమం తప్పకుండా పర్యవేక్షిస్తూ ఉంటారు. ఈ కాలువలవలన లబ్ది పొందే రైతులందరినీ నీరుగంటి పిలిపించినప్పుడే ఈ కాలువలలో పనులు చేపడతారు. రైతులను రెండు రకాల పనులకు పిలిపించడం జరుగుతుంది. ప్రతి సీజనులో నీరు వదిలే ముందు కాలువలలో కలుపు మొక్కలు పీకి, పూడిక తీయడానికి మరియు చెరువు గండి పడినప్పుడు మరమ్మత్తులకి లేదా చెరువు గట్టి చెయ్యడం వంటి పనులకీ రైతులను పిలిపిస్తారు. పిచ్చి మొక్కలను పీకి, పూడిక తియ్యడానికి నీరుగంటి రైతులను, ముఖ్యంగా ఎక్కువ భూమిగల రైతులను సంప్రదించి, పని మొదలుపెట్టవలసిన రోజును నిర్ణయిస్తారు. సాధారణంగా సోమవారం పనులు మొదలుపెడతారు. ఎందుకంటే ఆరోజు రైతులెవరూ పొలంలో పశువులతో పనిచేయించరు. అన్ని కాలువలు, పైనుండి కిందవరకూ, ఆ కాలువల ద్వారా నీరు పొందే రైతులందరిచే శుభ్రం చేయబడతాయి. ఆ రోజు కనుక పనులు పూర్తవ్వకపోతే రైతులను మరుసటి రోజు కానీ, ఆ తర్వాత వచ్చే సోమవారం కానీ మళ్ళీ పిలవడం జరుగుతుంది.

ముందు అనుమతి తీసుకోకుండా చెరువులో కలుపు, పూడికతీత పనులలో పాల్గొనని రైతులు శిక్షార్హులు. సంబంధిత కాలువ తాలూకు నీరుగంటి ఇచ్చిన ఫిర్యాదు మేరకు సంఘం పెద్దలు శిక్షలను నిర్ణయిస్తారు. తప్పుచేసిన వారి పొలాలకు నీటిని పారించడం నిలుపు చేసే అధికారం పెద్దల సంఘానికి ఉంటుంది. అయితే సాధారణంగా నీరు పారించడం పూర్తిగా నిలిపివేయకుండా వారి వైఖరిలో మార్పు వచ్చేవరకూ నీటిని పారించడం ఆలస్యం చేయడం జరుగుతుంది.

## ప్రస్తుత పరిస్థితుల్లో నీటి నిర్వహణలో ఎదురయ్యే సవాళ్ళు

అనేక కారణాల వలన ఇప్పుడు చెరువుల్లోని నీరు తగ్గిపోయింది. సామాజిక కట్టుబాట్లలో కూడా మార్పు చోటుచేసుకుంది. గ్రామాల్లో అనేక విషయాలలో మార్పులు వచ్చాయనీ, ఇవి పెద్ద సవాలుగా మారాయనీ సంఘం పెద్దలే అంటున్నారు. వీటిలో కొన్ని – గ్రామాలలో నివసించని రైతుల సంఖ్య పెరగడం, కొత్త నాయకులు తయారవ్వడం, బయటి రాజకీయాల ప్రభావం మరియు ప్రభుత్వ సంస్థలు.

సాంప్రదాయ వ్యవస్థకు ఒక మంచి ఉదాహరణగా నిలిచినా ముదియనూర్ చెరువు కూడా క్రమంగా క్షీణించిపోతోంది. ఈ వ్యవస్థ క్యాచ్ మెంట్ పరిస్థితికి తగ్గట్టుగా రూపొందించబడినదని తెలిసినా, క్యాచ్ మెంట్ కు సంబంధించిన వివిధ సమస్యలను పరిష్కరించడానికి ఈ వ్యవస్థ యొక్క సంస్థాగత నిర్మాణం అనుకూలంగా లేదు. పెద్దల సంఘం, భూవినియోగంలో వచ్చిన మార్పులను కానీ, చెరువు నుండి కొట్టుకుని పోయే నీటి మళ్లింపు సమస్యను  కానీ పరిగణనలోనికి తీసుకొనలేదు.

ఆ చెరువు చుట్టుపక్కల నివసిస్తున్న పేద రైతులకు ఆ చెరువే ఆధారం అని తెలిసినా, ప్రస్తుతం ఉన్న వ్యవస్థ ఆ చెరువులో పూడిక తీయించడం విషయంలో పూర్తిగా విఫలమైంది. తాగునీటి సదుపాయాన్ని కల్పించడంలో ప్రభుత్వం శ్రద్ధ చూపినా, భూమి లోపల నీటి మట్టం పడిపోవడం, నీటి లభ్యత తగ్గిపోవడం వంటి అంశాలను ప్రభుత్వ శాఖలు కానీ, పెద్దల సంఘం కానీ పట్టించుకోలేదు.

అయితే ఈ సాంప్రదాయ వ్యవస్థ నుండి మనం అనేక విషయాలు తెలుసుకోవచ్చు. ఒకప్పుడు అమలులో ఉండి ఇప్పుడు అంతకంతకీ కనిపించకుండా పోతున్న సాంప్రదాయ నిర్ణాయక వ్యవస్థ ఇప్పటికీ పనిచేస్తూ ఉండడం ముదియనూరు చెరువు యొక్క నిర్వహణలోనే. ఈ సాంప్రదాయ వ్యవస్థలో మహిళల భాగస్వామ్యం లేకపోవడం, వివిధ పాత్రలను కులాన్ని బట్టి నిర్ణయించడం వంటి కొన్ని లోటుపాట్లున్నప్పటికీ, ఈ వ్యవస్థ మనకు ఎన్నోఆసక్తికరమైన విషయాలను తెలియచేస్తుంది. పూర్తిగా సరికొత్త నిర్వహణా వ్యవస్థను ప్రవేశపెట్టడంకన్నా సాంప్రదాయ వ్యవస్థలను బలోపేతం చెయ్యడమే మంచి ఫలితాలనిస్తుంది.

ఈ సాంప్రదాయ వ్యవస్థను గనుక మనం పరిశీలిస్తే, ఈ చెరువు అన్నది సామాజిక వ్యవస్థకు కేంద్రంగా ఉన్న సహజ వనరు అని మనకు అర్థం అవుతుంది. ముదియనూర్ చెరువు, మరియు ఆ గొలుసు చెరువులలోని ఇతర చెరువులు పేద ప్రజలకు జీవనోపాధిని అందించడంలో ఎంతో తోడ్పడతాయి. తరచూ కరువు సంభవించే ప్రాంతంలో, పొలాలకు, పశు పోషణకు, స్నానానికి, బట్టలు ఉతకడానికి నీరు లభ్యం అవ్వడం ఎంతో కీలకం. పేద ప్రజలకు చెరువు నీరు అందితే ఇంక వారు బావులు ఉన్న పెద్ద రైతుల దయా దాక్షిణ్యాలపైన ఆధారపడనవసరంలేదు. ముఖ్యంగా నీటి అందుబాటు కనుక ఉంటే స్త్రీలకు ఎంతో చాకిరీ తప్పుతుంది.

ఒక్క ముదియనూర్ లోనే కాదు, మందికల్, కొత్తమంగళ చెరువుల నిర్వహణ చూసినా, రైతులు నీటి అందుబాటుకు తగినట్టుగా వారి వరి సాగును ఎలా మలుచుకున్నారో అర్థం అవుతుంది. ఇందాక మనం చూసినట్టు, తక్కువ నీటి అందుబాటుకు సరిపడే విధంగా నీటి వినియోగాన్ని జాగ్రత్తగా క్రమబద్ధీకరించడం, వరి రకాలను జాగ్రత్తగా ఎంపిక చెయ్యడం మరియు సాగు విధానాన్ని మార్చుకోవడం జరిగాయి. మరో ముఖ్యమైన విషయం ఏమిటంటే వారందరూ నీటి కొరతను అందరికీ ఆమోదయోగ్యమైన రీతిలో సమానంగా పంచుకున్నారు.

ముదియనూర్ చెరువును ఏడు గ్రామాల ప్రజలు పంచుకుంటారు. అనేక గ్రామాలకు చెందిన ప్రజలు ఒక సముదాయ వనరును ఎలా నిర్వహించుకోవాలి అన్నదానికి ఈ చెరువు నిర్వహణ ఒక ఉదాహరణగా నిలుస్తుంది. అనేక గ్రామాల ప్రజలు ఒక వనరుకి సొంతదారులుగా ఉండి, ఆ వనరును అందరూ కలిసి వాడుకుంటున్నప్పుడు ఆ చెరువు యాజమాన్యం ఎలా ఉండాలన్నది ఈ చెరువు నిర్వహణకై వివిధ స్థాయిలలో పెద్దల సంఘం ఏర్పాటు, ఒక్కో స్థాయిలో ఒక్కో సంఘానికి ఉన్న అధికారం చూస్తే అర్థం అవుతుంది. ప్రతి స్థాయిలోని పెద్దల సంఘం తన సభ్యుల బాగోగులకు బాధ్యత వహించడం అన్నది అధికార వికేంద్రీకరణకు ఒక చక్కని ఉదాహరణ.

*This article is an extract of the original publication Intercooperation in India (2005) Tradition meeting modernity: A case study on the management of Mudiyanur tank, Kolar District,Karnataka Working Paper 2 Intercooperation Delegation, Hyderabad, India. 33 pp.*
ఆంగ్ల మూలం: లీసా ఇండియా సంపుటి 12, సంచిక 3 సెప్టెంబర్ 2010

■ శ్రీ పడ్రే

# బోరు పంపులు లేని వ్యవసాయం



▪ సురంగాల నుండి వచ్చే నీటిని నిలువ ఉంచే చెరువు

**కర్ణాటక, కేరళ రాష్ట్రాల చుట్టుపక్కల ప్రాంతాల రైతులు చాలామంది వారి పంటలకు అవసరమైన నీటికోసం సాంప్రదాయ వాన నీటి సంరక్షణా నిర్మాణాలైన సురంగాలపై ఆధారపడుతున్నారు. ఈ సురంగాలు మనుషులు తవ్విన గుహలు. భూమ్యాకర్షణ శక్తి వలన నీరు ఈ గుహల గుండా ప్రవహిస్తుంది. కాబట్టి నీరు పారించడానికి ఎటువంటి కరెంటు కానీ, మరే ఇతర శక్తి కానీ అవసరం లేదు.**

"మా ప్రాంతంలోని ఇతర పోక రైతులలాగా మేము కూడా బోరు పంపుల మీద ఆధారపడవలసి వస్తే మేము వ్యవసాయం చెయ్యడమే మానుకుంటామేమో", అంటారు కర్ణాటకకు చెందిన ఈ రైతు. దక్షిణ కన్నడ జిల్లాలోని బంత్వాల్ తాలూకాకి చెందిన 55 సంవత్సరాల రైతు, గోవింద భట్ మణిమూలె, తమ ప్రాంతంలో నీటికి కొరతే లేదని అంటారు. కర్ణాటక రాష్ట్రంలో తరచూ ఉండే కరెంటుకోత సమస్య కూడా తమని బాధించదని అన్నారు. ఎందుకంటే నీటిపారుదలకు తాము కరెంటు మీద కానీ, డీజల్ మీద కానీ ఆధారపడడంలేదని అన్నారు. ఎంతో కష్టపడినా, ఈ కుటుంబం తమ 2 .5 హెక్టార్ల పొలానికి గ్రావిటీ ఇరిగేషన్ (భూమ్యాకర్షణ శక్తి ద్వారా జరిగే నీటి పారుదల వ్యవస్థ) ఏర్పాటు చేసుకోవడంలో సఫలీకృతమయ్యింది. వీరి పొలంలో పోక, కొబ్బరి ప్రధాన పంటలు. అంతరపంటలుగా వేసిన మిరియాలు, అరటి, కోకో పంటలు కూడా అదనపు ఆదాయాన్ని అందిస్తాయి.

కొండల్లో అక్కడక్కడా విస్తరించి, గొలుసులా ఉన్న 22 సురంగాలు వారి 1200 పోక చెట్లకు, 300 కొబ్బరి చెట్లకు నీటిని అందిస్తాయి. ఒక్కో సురంగం నుండి కొద్ది కొద్దిగా నీరు వస్తుంది. బొటనవేలు ప్రమాణంలో ఉన్న ధార గంటకి 200 నుండి 600 లీటర్ల నీరు ఇస్తుంది. ఈ సురంగాల నుండి వచ్చిన నీరు అయిదు చెరువులలో నిలువచేయబడుతుంది. అన్నింటికన్నా ఎత్తున ఉన్న పోక తోటకి తొమ్మిది సురంగాల నుండి నీరు వస్తుంది. ఆ నీటిని జాగ్రత్తగా సూక్ష్మనీటి పారుదల వ్యవస్థ ద్వారా చెట్లకు అందించడం జరుగుతుంది.

గోవింద్ భట్ మూడు రకాల నీటి ఎమిట్టర్లను (నీటిని పెదజల్లే భాగాలు) ఉపయోగిస్తారు – డ్రిప్పర్, ఫాగర్ (పోక చెట్లకు) మరియు బబ్లర్ (కొబ్బరిచెట్లకి). డ్రిప్పర్ గంటకి ఎనిమిది లీటర్ల చొప్పున నీటిని బొట్లు, బొట్లుగా కారుస్తుంది. ఒక్కో పోక చెట్టుకి రెండు డ్రిప్పర్లు ఉంటాయి. ఫాగర్, గంటకి 16 లీటర్ల చొప్పున నీటిని చిన్న ఫౌంటెన్ లా పెదజల్లుతుంది. ఒక్కో చెట్టుకి ఒక్క ఫాగర్ సరిపోతుంది. బబ్లర్ గంటకు 20 లీటర్ల నీటిని, ఇంకా కొద్దిగా పెద్ద ఫౌంటెన్ లా పెదజల్లుతుంది.

భట్ గారి కుటుంబం వారి నీటిపారుదల వ్యవస్థను కేవలం ఒక్క వాల్వును తిప్పి నిర్వహిస్తారు. ప్రతి రోజూ ఒక రెండు గంటలపాటు నీటిని పారిస్తారు.

వేసవి కాలంలో కొంతమేరకు ఈ సురంగాలలో నీరు తగ్గినా అదృష్టవశాత్తూ నీరు బాగానే ఉంటుంది. భట్ గారు సూక్ష్మ నీటి పారుదలను ఇటీవలే, 2007 లో మొదలుపెట్టారు. అంతకుముందు హెూసు పైపులనే ఉపయోగించేవారు. దానికి ముందు, తొంభయ్యో దశకం వరకూ చేతితోనే నీటిని పెదచల్లేవారు.

## చేత్తో నీటిని పెదచల్లడం

చేత్తో నీటిని పెదజల్లడం నిజంగా చాలా కష్టమైన పని. పోక పట్టతో నలుచదరంగా చేసిన ఒక గిన్నిలాంటి పాత్రతో నీటిని తోడేవారు. పొలాలకి నీటిని మట్టి కాలువల గుండా పారించేవారు. ప్రతి సంవత్సరం వీటి నిర్వహణ భారంగా ఉండేది. ఈ పద్ధతిలో ఒక్కో చెట్టుకీ నీరు పెట్టేటప్పుడు అనేకమార్లు వంగవలసివచ్చేది. అందుకని కొంతమంది నించుని నీరు తోడే విధంగా ఒక చెక్క పరికరాన్ని ఏర్పాటుచేసుకునేవారు. కానీ భట్ గారి కుటుంబం హెూసు పైపులకి మారే వరకూ పోకపట్ట పాత్రతోనే నీరు తోడిపోసేవారు.

ఈ ప్రాంతంలో భూములు చాలా వాలుగా ఉంటాయి. అక్కడ 'టెర్రేస్' సాగు ఒక్కటే సాధ్యపడుతుంది. ఒక్కో టెర్రేస్ మడి పెడల్పు కూడా చాలా తక్కువగా ఉంటుంది. పెడల్పు చాలా తక్కువగా ఉన్న మళ్ళలో కొబ్బరి నాటడం జరుగుతుంది కానీ పోక చెట్లు పెయ్యడం కుదరదు. భట్ గారి కుటుంబం వారి పొలాన్ని కొద్ది కొద్దిగా విస్తరించడం జరిగింది. పదేళ్ళకొకసారి వారు

## సురంగం

సురంగం అన్నది మనుషులు తవ్విన నీటి గుహ. కేరళలోని కాసర్గోడ్ జిల్లాలోను, కర్ణాటకలోని దక్షిణ కన్నడ జిల్లాలోను ఇటువంటి సాంప్రదాయ నీటి సంరక్షణా నిర్మాణాలు వేల సంఖ్యలో ఉన్నాయి. ఇవి సాధారణంగా మంచినీటి కొరకు తవ్వబడతాయి. ఇటీవలి కాలంలో పంపుసెట్లు, బోరుబావులు రావడంతో ఈ సురంగాలను ఏర్పరిచే నైపుణ్యం అంతరించిపోతోంది.

అచ్యుత భట్ ఎప్పుడో 1940 లలో ఈ టెక్నాలజీని వారి గ్రామమైన మనిలా కు తీసుకుని వచ్చారు. నైపుణ్యం గల పనివారు అతని పొలంలో మొదటి సురంగం తవ్వడం పూర్తయ్యేసరికి అచ్యుత భట్ అందులోని మెళకువలను తెలుసుకున్నారు. ఇప్పుడు మనిలా గ్రామంలో దాదాపు 300 సురంగాలు ఉన్నాయి.

ఒక సురంగం తవ్వడానికి ఒక సీజను మొత్తం పడుతుంది. సురంగాలను వేసవికాలంలో, అంటే ఫిబ్రవరి నుండి మే వరకూ, మాత్రమే తవ్వుతారు. వర్షాకాలంలోను, వర్షాకాలం తరువాత భూమిలో తేమ ఎక్కువగా ఉంటుంది కాబట్టి, సురంగం తవ్వేటప్పుడు మట్టి కప్పడిపోయే ప్రమాదం ఉంది. అందుకని ఆ సమయంలో సురంగాలను తవ్వరు.

సాధారణంగా సురంగాలు కనీసం 40 మీటర్ల పొడవున ఉంటాయి. నేల స్వభావాన్ని బట్టి ఇంత పొడవున తవ్వాలంటే ఎంత లేదన్నా మూడు నాలుగు నెలలు పడుతుంది. సురంగం వెడల్పు ఒక మనిషి పట్టేంత ఉంటుంది. ఈ రోజుకీ ఈ సురంగాలు తవ్వే నైపుణ్యం ఉన్న కూలీలు ఉన్నారు. ఒక కోలు (రెండున్నర అడుగులు) మేర సురంగం తవ్వడానికి రూ.150 /– కూలి ఇవ్వాలి. దూరం పెరిగే కొద్దీ కూలి చార్జి పెరుగుతుంది. దూరం పెరిగాక లేబరు అవసరం కూడా పెరుగుతుంది.

అన్నింటికన్నా ముఖ్యమైన విషయం ఏమిటంటే సురంగాలు స్ఫటికమంత తేటగా ఉన్న స్వచ్ఛమైన నీటిని 24 గంటలపాటూ, పంపుసెట్లు అవసరం లేకుండా అందిస్తాయి. కొండ గుట్టల మీద నివసించే వారికి నీటి సంరక్షణకై ఉన్న ఏకైక మార్గం ఇదే. ఒక నిరుపేద వ్యవసాయ కూలీ కూడా అతని ఖాళీ సమయంలో అంగుళం అంగుళం చొప్పున సురంగం తవ్వుకోవచ్చు. ఎవరైనా ఇంకొకరి సహాయంతో అతను రెండు, మూడు నెలలకి సురంగం తవ్వడం పూర్తిచెయ్యవచ్చు. అదీ ఏ మాత్రం ఖర్చు పెట్టకుండా!

కేరళ రాష్ట్రం, కాసరగోడ్ జిల్లాలోని బయురు గ్రామాన్ని 'సురంగాల మక్కా'గా వ్యవహరిస్తారు. ఆ గ్రామంలో 2,000 లకు పైగా సురంగాలు ఉన్నాయి.

పొదుపు చేసుకున్న డబ్బుతో ఒక్కొక్క మడిని చదునుచేసి వారి సాగుభూమిని విస్తరించుకుంటూ వెళ్ళారు. అంతకన్నా విశేషం ఏమిటంటే వారు చదునుచెయ్యబోయే ప్రతి మడికీ, నీరు లభ్యం అవుతుందో లేదో ముందస్తుగానే పరీక్ష చేసేవారు.

చదునుచేయదలచిన స్థలానికి దాదాపు నలభై అడుగుల ఎత్తులో ఒక సురంగం తవ్వబడుతుంది. సరిపోయినంత నీరు ఉంటేనే కింద టెర్రేసింగ్ చేయబడుతుంది. అయితే అదృష్టవశాత్తూ వీరు తవ్విన 25 సురంగాలలోనూ నీరు పడింది. కానీ మూడు సురంగాలలో మాత్రం నీరు అంతంత మాత్రంగానే పడడంవలన వాటిని వదిలిపెట్టేశారు. ఒక్కో సొరంగంలోని నీరు, కిందనున్న చెరువులోకి చేరుతుంది. పీతల బెడదను తప్పించుకోవడానికి, నీరు ఇగిరిపోకుండా ఉండడానికి నీటిని పి.వి.సి. పైపుల ద్వారా తీసుకెళ్లడం జరుగుతుంది. ఇటువంటి చెరువులు వివిధ ఎత్తులలో మొత్తం అయిదు ఉన్నాయి. కేవలం ఈ చెరువు తూముకు ఉన్న వాల్వును తిప్పడం ద్వారా కింద ఉన్న మళ్లకు నీరు పారుతుంది.

### ఒకదానితో ఒకటి కలిసిఉన్న చెరువులు

అన్ని చెరువులు భూమిలోపల అమర్చిన గొట్టాల ద్వారా ఒకదానితో ఒకటి కలపబడి ఉంటాయి. కాబట్టి ఎప్పుడైనా ఎత్తులో ఉన్న చెరువు నిండిపోయినప్పుడు ఆ నీరు కిందనున్న చెరువుల్లోకి చేరుకుంటుంది.

"ఒకసారి, యాభై సంవత్సరాల ముందెప్పుడో వేసవికాలంలో విపరీతమైన కరువు వచ్చింది. మా కుటుంబ అవసరాలకు కూడా నీటిని అన్నింటికన్నా కిందనున్న చెరువునుండి మోసుకునిరావల్సివచ్చింది", అని గుర్తు చేసుకుంటారు గోవింద భట్ గారి తండ్రి అచ్యుత భట్ (81 సంవత్సరాలు).

"ఫిబ్రవరి నెలలో వచ్చే శివరాత్రి తరువాత కూడా నీరు తక్కువగానే ఉంది. నీటికి ఎంత కటకట ఉండేదంటే మా చెట్లను కాపాడుకోవడానికి మేము కుండలతో నీళ్ళు మోసుకొచ్చి పోయాల్సివచ్చేది. ఒక్కో సంవత్సరం ఆ నీరు కూడా ఉండేది కాదు."

ఆ నీటి ఎద్దడి 1987 వరకూ కొనసాగింది. అప్పటికి బోరు బావులు వచ్చినా భట్ కుటుంబం వాటి జోలికి వెళ్ళలేదు. ఆ విధానం అస్సలు సుస్థిరం కాదని, వారి సురంగాలకు దెబ్బ అనీ వారికి బాగా తెలుసు. అందుకే వారు బోరు బావులు కాక మరిన్ని సురంగాలు తవ్వడానికే పూనుకున్నారు.

### ఏడాదికో సురంగం

అప్పటినుండి ఒక పదేళ్లలోపు కాలంలో వారు ఆరేడు సురంగాలు తవ్వారు. భట్ గారి కుటుంబం ఎలాగైనా కరువుకు స్వస్తి చెప్పాలని అనుకుంది. అందుకని నిర్విరామంగా సురంగాలు తవ్వుతూనే ఉన్నారు. మణిమూలె అచ్యుత భట్ ఏడాదికి ఒక సురంగం తవ్వుతాడని ఆ గ్రామస్థులు అనేవారు.

నీటి ఎద్దడిని తప్పించుకోవడానికి వారు చేసిన మరో ప్రయత్నం, నీరు నిలువ ఉండడానికి ఒక పెద్ద చెరువును తవ్వడం. ఒక లక్ష లీటర్ల నీటిని పట్టి ఉంచగల ఈ చెరువు వాన నీరు నింపుకుంటుంది. భట్ గారి కుటుంబం ఈ చెరువులోని నీటిని, సురంగాలలో తాజాగా వచ్చిన నీటిని మార్చి, మార్చి వాడుకుంటారు. ఈ చెరువు నిర్మాణం వలన కూడా నీటి ఎద్దడి తగ్గింది.



▪ పేరు మండలానికి నీరు అందించడం



▪ విరగకాచిన పోకచెట్లు

ఈ ప్రయత్నాలు మంచి ఫలితాలను ఇచ్చాయి. నీటి లభ్యత గణనీయంగా పెరిగింది. కానీ హౌసు పంపుతో నీరు పెట్టడం అంత సమర్ధవంతంగా ఉండేది కాదు. "మా నేల నీటిని ఎక్కువ సేపు పట్టి ఉంచదు. హోసు పైపుతో మేము వారానికి రెండు తడులు మాత్రమే ఇవ్వగలిగేవాళ్లము. ఆకులు వాలిపోయి తోటంతా వాడిపోయినట్లు కనిపించేది. దిగుబడులు కూడా బాగా తగ్గిపోయేవి", అని అంటారు గోవింద భట్.

"ఒకప్పుడు మా కొబ్బరికాయలు సంచికి 60 – 70 వరకూ పట్టేవి. ఇప్పుడు కేవలం పాతిక కాయలతోనే సంచి నిండిపోతోంది", నవ్వుతూ అంటారు అచ్యుత భట్.

## కరువుకు స్వస్తి

2007 సంవత్సరం తరువాత సూక్ష్మ నీటి పారుదలకు మారాకే వారి తోట బాగుపడింది. ఈ పద్ధతిలో తక్కువ నీరు సరిపోతుంది కాబట్టి వారు ప్రతి రోజూ నీటి తడులు ఇవ్వడం కుదిరేది. దిగుబడులు పెరగడమే కాకుండా స్థిరంగా కూడా ఉన్నాయి.

"ఇప్పుడు ఈ 1500 పోక చెట్లకు, అంతర పంటకు సరిపడా నీరు మా దగ్గర ఉంది. అంతర పంటలు వేసినా వాటికి విడిగా నీరు అందించడం జరగదు. భూమిలో ఉన్న తేమే ఈ మొక్కలు, తీగలు పెరగడానికి సరిపోతుంది", అంటూ వివరించారు గోవింద భట్.

ఇంక ఈ సురంగాలను తవ్వేందుకు అయ్యే ఖర్చు మాటేమిటి? "పంపుసెట్టుకి ఎంతవుతుందో ఒక్కో సురంగం తవ్వడానికి మేము అంతే ఖర్చుపెట్టవలసి వస్తుంది. చెరువులను తవ్వడానికి ఇంకొంచెం ఖర్చౌతుంది. కానీ మళ్ళీ మళ్ళీ అయ్యే ఖర్చు మాత్రం అతి తక్కువ. అయిదు చెరువుల నిర్వహణకు 40 – 50 పని రోజులు కావాలి", చెప్పారు గోవింద భట్. సూక్ష్మ నీటిపారుదలకు పెద్దగా లేబరు అవసరం కూడా ఉండదు. ఒక్కసారి అన్నీ సరిచూసుకుని, గెట్ వాల్వ్ (బిరడా) ను తిప్పి, తిరిగి మూస్తే సరిపోతుంది.

భట్ గారు మరో రెండు ప్లాట్లకు వారి తోటను విస్తరించాలనుకుంటున్నారు కానీ ప్రస్తుతం కొబ్బరికి, పోక కి ఉన్న ధరలను చూసి వారు పెద్దగా పెట్టుబడి పెట్టేందుకు ధైర్యం చెయ్యడం లేదు. ఇప్పుడు గోవింద భట్ గారు రెండు విషయాలపై దృష్టి సారిస్తున్నారు – పోక తోటల మధ్యన పూల పెంపకం చేపట్టడం మరియు విజ్ఞానపరమైన హోమ స్టే (ఆతిధ్య సేవ).

ఒక కుటుంబం, వారి రెండున్నర ఎకరాల తోట సురంగాల ద్వారా, అదీ ఏ ఇంధనం లేకుండానే నీటిని పొందుతోందంటే, ఈ పద్ధతి ఎంతోమంది పరిశోధకులు, జల కార్యకర్తలు మరియు బయటి వ్యక్తులను ఆకర్షిస్తుంది. ఒకటి రెండు గదులు కూడా వేసి, వారి సాంప్రదాయ ఆహారాన్ని సందర్శకులకు రుచి చూపించి, అంతరించిపోతున్న ఈ సురంగాల నిర్మాణం గురించి, వాటివలన కలిగే సుస్థిరమైన ప్రయోజనాల గురించి వచ్చినవారికి చెప్పాలని అనుకుంటున్నారు గోవింద భట్.

అక్కడికి దగ్గరలోనే, దండెప్పడి అచ్యుత భట్ అనే మరో వృద్ధ రైతు అతని రెండు ఎకరాల పోక తోటకి సురంగం నీటినే అందిస్తున్నారు. భట్ గారి తోటకి రెండు కిలోమీటర్ల చుట్టుపక్కల, దాదాపు 18 కుటుంబాల రైతులు, రైతు కూలీలు నివసిస్తున్నారు. ఈ కుటుంబాలవారికందరకూ కలిపి మొత్తం 50 సురంగాలు ఉంటాయి.

**Shree Padre**
Post: Vaninagar,
Via: Perla,
Kasaragod Dt,
Kerala 671 552

E-mail: shreepadre@gmail.com

ఆంగ్ల మూలం: లీసా ఇండియా సంపుటి 12, సంచిక 3
సెప్టెంబర్ 2010